# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 22, ఏప్రిల్ 2025 16 పేజీలు




2 లో..

# అదరం.. బెదరం..!

అక్రమ ఇసుక రవాణాలో మేమేసాటి..

ఎల్లాపురం వాగు నుండి జోరుగా ఇసుక రవాణా

సహజవనరులను దోచుకెళ్తున్న అక్రమార్కులు..!

భూగర్భ జలాలు అడుగంటి పోతున్న పట్టింపేలేదు

ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్న..చర్యలు మాత్రం శూన్యం...

ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికార యంత్రాంగం

మహముత్తారం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని వాగులను టార్గెట్‌గా చేసుకొని అక్రమ ఇసుక రవాణాదారులు స్థానిక సహజవనరు అయిన ఇసుకను హరించుకుపోతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ట్రాక్టర్ల ద్వారా విపరీతమైన వేగంతో మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారు కూడా ట్రాక్టర్లను నడుపుతూ ఇసుకను తరలిస్తున్నారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే చేతులెత్తయడం ఇక్కడ పరిపాటిగా మారిందనే చెప్పుకోవచ్చు. ఇట్టి ప్రమాదాలను నియంత్రించకుండా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనే చెప్పుకోవచ్చు. అట్టి అధికారులకు ఇసుక ట్రాక్టర్లు కంటి కనపడడం లేదా..? లేకా తమకేంటిలే మాముళ్లు వస్తున్నాయ్ కదా..మనకేం పట్టింపు అని అనుకుంటున్నారా ఏమో గానీ వెరసి ఇసుకాసురులు మాత్రం మహముత్తారం మండలంలో చెలరేగిపోతున్నారు.



2 లో..

# కలెక్టర్ స్తున్నారని...?

మంత్రి,కలెక్టర్ రాక సమాచారంతో హడావుడి పనులు.

పందులతో స్వైర విహారంతో దర్శనమిచ్చిన ప్రధాన రహదారి పై చెత్తకుండీలు.

కమలాపురం గ్రామపంచాయతీలో తిష్టవేసిన అపరిశుభ్రం.

హడావుడిగా పారిశుద్ధ్య పనులు చేపట్టిన గ్రామపంచాయతీ సిబ్బంది...

ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు...

కార్యదర్శులపై కొరవడిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ...

దారి తప్పిన పంచాయతీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటున్న ప్రజలు..

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : పల్లెల్లో మెరుగైన ప్రగతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శులదే ప్రముఖ పాత్ర. గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఇంత కీలకపాత్ర పోషించే కార్యదర్శులు జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడి తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి.. ఏటూరునాగారం మణుగూరు ప్రధాన రహదారిపై ఉన్న కమలాపురం మేజర్ గ్రామపంచాయతీలో సోమవారం ఉదయం చెత్త కుండీల వద్ద కనపడిన ఈ సంఘటన పారిశుధ్యం పై అధికారులు తీసుకుంటున్న చర్యలకు,సమావేశాలలో చెప్పిన మాటలకు ఎంత విలువ ఇస్తున్నారో ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తుంది.

# అందని ద్రాక్షగా రైతు భరోసా

రుణమాఫీ కాకపాయే,రైతు భరోసా రాకపాయే

రైతు భరోసా ఎప్పుడే వస్తుందో తెలియని ఆయోమయ పరిస్థితిలో రైతన్నలు

4ఎకరాల వరకే భరోసా వచ్చిందా..!

మా పరిస్థితి ఎందంటున్న అపై ఎరకాల రైతులు

ఈ రోజు ఇన్ని ఎకరాలకు పడ్తుందని

భరోసా ఇవ్వలేకపోతుందని ప్రశ్నిస్తున్న రైతులు

ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని..

నెల్లికుదురు, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను,రైతులకు ఇచ్చిన భరోసాను విశ్వసించిన ప్రజలు,రైతులు మద్దతుతో తెలంగాణ సాదించామన్నా కేసిఅర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీని కాదని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం విధితమే.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు కావొచ్చు,2వందల యూనిట్ల గృహ ఉచిత విద్యుత్ కావొచ్చు ఇలా కాంగ్రేస్ ఇచ్చిన ప్రజా హామీలను అమలు చేస్తు ప్రజాధరణ పొందుతున్నప్పటికి,`ైతులకు ఇస్తామన్నా రూ.2లక్షల రుణమాఫీ విషయంలో రూ.2లక్షల లోపు రైతులకు..



2 లో..

# అదరం..బెదరం...!

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పిపి)–ములుగుపల్లి గ్రామాల మధ్య గల ఎల్లాపురం వాగులో గత కొన్నాళ్ల నుండి ఇసుక దొంగలు పడ్డారు. దీంతో ఇసుకను విపరీతంగా తోడేస్తు డబ్బులను దండుకుంటున్నారు. ప్రశ్నించిన వారిని నయానో భయానో మభ్యపెడుతూ తమదందాకు మాత్రం అడ్డుఎవరు లేరన్నట్లుగా చేయడం వారికి పరిపాటిగా మారిపోయింది. ఇంతా జరుగుతున్నా కానీ ఇటువైపు కన్నెత్తి చూడకుండా అధికారులు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారిపోయింది. మండలంలో అనుమతులు లేని సిమెంటు ఇటుక బట్టీలు కూడా కొనసాగుతుండడం గమనార్హం. ఎల్లాపురం వాగుకు సమీపంలో గల సిమెంటు ఇటుకల తయారీకి జోరుగా అక్రమ ఇసుకను తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారనే చర్చ జోరుగా నడుస్తోంది. అదందాతో అక్రమార్కులకు రూ.లక్షలు కురిపిస్తోంది. లక్షల విలువ చేసే ఇసుకను కళ్ల ఎదుటనే అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నా..ఆ అక్రమార్కులను అడ్డుకునే అధికారులు, పాలకులకు మాత్రం కనిపించడం లేదు. ఒక్కడా పడితే అక్కడ మండలంలో ఇసుకను యంత్రాలతో తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోడంతో అక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాటగా తమ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. అక్రమార్కులుగా కొంతమంది నాయకుల అండదండలు ఉండడంతో ప్రభుత్వ సిబ్బంది కూడా ఇచ్చిన కాడికి పుచ్చుకొని తమకెందుకులే అన్నట్లు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అధికారులు, పాలకులు తమను ఏంచేయలేరనే ధీమాతో అక్రమంగా ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలను జేబులో వేసుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున దందా జరిగినా కానీ తమకు ఏమాత్రం సమాచారం లేదన్నట్లు అధికారులు వ్యవహరించడం పట్ల పలువురు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్నా ఇసుకాసురులపై కన్నేసి చట్టపరంగా చర్యలు చేపడితే కానీ వారి రవాణాకు అడ్డుకట్ట వేయలేరని పలువురు చర్చించుకుంటున్నారు.



# కలెక్టర్ వస్తున్నారని...?

మొదటిపేజీ తరువాయి

కమలాపురం ఆటో స్టాండ్ సెంటర్లో ఉన్న చెత్త కుప్పల వద్ద పదుల సంఖ్యలో పందులు తిరుగుతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పక్కనే ఆటో స్టాండ్ ఉండటం వలన ఆ రహదారి వెంట ప్రయాణం సాగించే ప్రయాణికులు కంపు వాసనతో ముక్కులు మూసుకుంటున్నారు. మంగపేట మండలంలోనీ కమలాపురం మేజర్ గ్రామపంచాయతీలో పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామ పంచాయతీల పరిస్థితి ఏంటని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**మంత్రి సీతక్క రాక సమాచారంతో హడావుడి పనులు...**

మంగపేట మండలంలో మంగళవారం మంత్రి సీతక్క పర్యటన ఉందన్న సమాచారంతో గ్రామపంచాయతీలలో ఆగమేఘాల మీద పారిశుద్ధ్య పనులు చేపట్టారని వినికిడి. ఉదయం కమలాపురం ఆటో స్టాండ్ సెంటర్లో దర్శనమిచ్చిన చెత్త కుప్పలు మధ్యాహ్నం కల్లా పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేసినట్లు సమాచారం. కలెక్టర్, మంత్రి పర్యటనల సందర్భంగా మాత్రమే జిల్లాలో పారిశుధ్య పనులు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.విధి నిర్వహణలో కార్యదర్శులు, గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం గతంలో వార్తా దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది.

నలుగురు కార్యదర్శులకు, మండల పంచాయతీ అధికారికి షోకాజ్ మెమో ఇచ్చి, మండల పంచాయతి అధికారులను బదిలీలు చేసిన ఘటన జిల్లావ్యాప్తంగా మండల పంచాయతీ అధికారులలో, కార్యదర్శులలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన జరిగి వారం రోజులు కాకుండానే నేడు మళ్ళీ వారు గ్రామ అభివృద్ధిలో పాతబాటే పట్టారనే ఆరోపణ వినపడుతున్నాయి.

**ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు..**

గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమితులైన అధికారులు గ్రామపంచాయతీలో జరిగే కార్యక్రమాలపై, కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ కొరవడింది. ఏదైనా ప్రత్యేక సమావేశాలు ఉన్నప్పుడు మాత్రమే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారు



మొక్కుబడిగా వచ్చి పోతున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి.గ్రామపంచాయతీలో ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న ప్రత్యేక అధికారులు తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడచిన ఆరు నెలల కాలంగా జిల్లాలో కొన్ని గ్రామపంచాయతీలలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మారుమూల ప్రాంతాల పల్లెల్లో ఐతే పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. మండల కేంద్రానికి దూరంగా ఉన్న గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారనే విషయంపై మండల పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపడుతున్నాం.

**కిషోర్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి(ఎంపిట ఎస్ఎసి),కమలాపురం.**

పరిసరాల పారిశుధ్యం పై కమలాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిని ప్రభాత వార్త చరవాణిలో వివరణ కోరగా ఆటో స్టాండ్ దగ్గర ఉన్న హోటల్స్ నుండి వ్యర్ధాలు నిత్యం అక్కడ పారవేస్తుంటారని అన్నారు.పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టిన హోటల్ వ్యర్ధాలతో అక్కడ చెత్త పోగుపడుతుందని అన్నారు.గ్రామంలో నిత్యం పారిశుద్ధ్య కార్మికులతో చెత్త సేకరణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.




# అందని ద్రాక్షగా రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి

కూడ ఎక్కువ మందికి పూర్తికాలేదని,అదికాక రూ.2లక్షల పైన బ్యాంక్‌లో అప్పుడు ఉన్న రైతులు 2లక్షలకు పైన ఉన్న అప్పును బ్యాంక్‌లకు చెల్లిస్తే ప్రభుత్వం రూ.2లక్షల వరకు మాఫీ చేస్తుందని స్వయాన వ్యవసాయ మంత్రి చెప్పడంతో ఆనందంతో అప్పుసప్పుచేసి బ్యాంక్‌లకు చెల్లించి మరో అప్పు చేశామని,మాకు రుణమాఫీ కాలేదని,రూ.2లక్షల రుణమాఫీ ఏమోకానీ అప్పై అప్పుచేసి బ్యాంక్‌లకు చెల్లించిన అప్పుసంగతి ఏమిటనీ రైతులు ప్రభుత్వం తీరుపై గుర్రుమంటున్నారు.ఇది ఇలా ఉంటే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలు సైతం కడుపునిండా తినాలని బృహత్తరమైన భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకం సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టింది దీనితో తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు సన్నబియ్యం పథకానికి జైకొడుతున్నారు.సన్న బియ్యం కోసం సన్నొడ్లు పండించిన రైతులు క్వింటాకు రూ.5వందలు బోనస్ చెల్లించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కానీ ప్రభుత్వం ఏరికోరి ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం విజయవంతం కావలంటే దానికి వెన్నెముక రైతులే.అలాంటి రైతులు నేడు రూ.12వేలు ఇస్తామని రూ.10వేలు ఎకరానికి రెండుపంటలకు రైతు భరోసా ఇస్తామన్నా సరే అనుకున్నారు.ప్రస్తుతం యాసంగి పంటకు ఎకరాకి రూ.5వేల చొప్పున ఇచ్చే రైతు భరోసా కోసం దినదినం ఎదురుచూస్తున్న రైతులకు ఇప్పడి వరకు ప్రభుత్వం 4ఎకరాల వరకు ఇచ్చిందా లేదా లోపు ఇచ్చిందా అయితే మాకు ఎప్పుడు వస్తాయని,ఎప్పుడు వస్తాయో,ఏ తేదిన ఇస్తారో తెలియని ఆయోమయ పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతూ ప్రభుత్వ విధానాలపై వ్యతిరేఖత వచ్చే వరకు కాకుండా ఇప్పటికైన ప్రభుత్వం రైతుల బాదలను గుర్తించి పంటల పెట్టుబడికి ఇచ్చే రైతు భరోసాను ఎప్పుడు ఇస్తారో తెలిపి వెంటనే చెల్లించాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు.

**కనీసం 5 ఎకరాల వరకు కూడ ఇంతవరకు ప్రభుత్వం ఇవ్వకపోవడం ఇబ్బందులు పడుతున్నాం : రైతు మన్మదరెడ్డి నెల్లికుదురు**



గత ప్రభుత్వం ఈ రోజున ఇన్ని ఎకరాలకు రైతు బంధు పడ్డుదంటే టింగ్‌టింగ్‌నా సెల్‌లు మోగేవి రైతు భంధు పడేది,కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఎకరాకి రూ.6వేలు ఇస్తామని చెప్పి,రూ.5వేలు ఇస్తామన్నా సరే అనుకున్నాం కానీ,ఇదిగో పడ్డుంది,అదిగో పడ్డుంది రైతు భరోసా అని ప్రచారం చేసుకోవడమే తప్పా.5 ఎకరాల నాలాంటి వాళ్లకు పడ్డది లేదు,మందు భస్తాలకాడ,దున్నిన ట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చింది లేదు,ప్రభుత్వం అంటే ఈ రోజు ఇస్తామంటే అరోజున ఇచ్చినప్పుడే ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది,రైతు భరోసాను చెల్లించి రైతులను ఆదుకోవాలి.

**ప్రచార ఆర్భాటం తప్ప,రైతుల్లో ఆనందం లేదు : సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు**

గత ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భందు తేదిలా వారిగా రైతులకు అందేది,కానీ కాంగ్రేస్ ప్రభుత్వం రైతు బంధను రైతు భరోసాగా మార్చి పెంచి ఇవ్వడం మంచిదే కానీ,ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన,ప్రచారం చేసుకున్న స్థాయిలో రైతులకు అనుకున్న సమయానికి ఇవ్వకపోవడంతో రైతుల్లో కాంగ్రేస్ ప్రభుత్వం పెంచి ఇచ్చినా కూడ ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితిలో ప్రభుత్వం పెంచి ఇచ్చినా కూడ రైతులకు సరైన సమయానికి ఇవ్వకపోవడంతో రైతులు ఆనందంగా లేరు.ఇప్పటికైన ప్రభుత్వం తేది అంటే ఆరోజు రైతు భరోసా వేసినప్పుడు ప్రభుత్వానికి ఇచ్చిన పేరు దక్కుతుంది,రైతుల్లో ఆనందం నెలకొంటుంది.



## భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతుల భూములకు పరిష్కారం



**జూలపల్లి,ప్రభాతవార్త:** భూభారతి చట్టంతో సాదా బైనమూనాలకు మోక్షం లభిస్తుందని అదనపు కలెక్టర్ వేణు తెలిపారు.జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో తాసిల్దార్ స్వర్ణలత ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో భూభారతి సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కలుగుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం సాధ్యమైతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీతో అధ్యయనం చేసిన ఈ చట్టంలో రెండంచెల వ్యవస్థలో అప్పీలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.భూమి వివరాలను మ్యాపులో పొందుపరుస్తామన్నారు. అలాగే భూమి ఉన్న ప్రతి రైతుకు భూదారుకార్డు జారీ చేస్తామన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు అప్పీల్ వ్యవస్థ రివిజన్ అధికారాలు గ్రామ రెవెన్యూ రికార్డులు,రికార్డులను భూమి హక్కుల రికార్డులు భూభారతి పోర్టల్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోశాలు,ధారబోయిన నరసింహం యాదవ్,తాసిల్దార్ స్వర్ణ,డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్,ఎంపీడీవో పద్మజ,ఎంపీఓ అనిల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, ఆర్ఐ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఫైనాన్స్ వడ్డీ దందా..!

(పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో వడ్డీ ఫైనాన్స్ దందాలు, అక్రమ చిట్టి వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయి. అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారుల అవసరాలను ఆసరాగా చేసుకుని తూతూ మంత్రంగా అనుమతులు పొంది ప్రభుత్వానికి దొంగ లెక్కలు చూపెడుతూ పరకాల పట్టణ కేంద్రంగా ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాన్ని, చిట్టీల వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారు. అమాయక నిరుపేద ప్రజల నుంచి అధిక వడ్డీలను వసూలు చేస్తూ ఫైనాన్స్, చిట్టీల వ్యాపారులు కాసులు దండుకుంటున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్ దందా ,చిట్టీల వ్యాపారాలు బహిరంగంగా జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పరకాలలో ఈ అక్రమ ఫైనాన్స్ వడ్డీ దందాలు, చిట్టి వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ కాసులు అడ్డగోలుగా సంపాదించడమే ధ్యేయంగా అమాయక నిరుపేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మధ్యతరగతి కుటుంబాలను అగాధంలోకి తోసేస్తున్నారు. సమాజంలో చిరు వ్యాపారాలు చేసే వ్యాపారులు సైతం అక్రమ వడ్డీ దందా ఫైనాన్సర్ ల వద్ద నుండి అప్పులు తీసుకొని చిక్కులు కొని తెచ్చు కుంటున్నారు. అమాయక నిరుపేద ప్రజల అవసరాలను అణువుగా మలుచుకొని ఫైనాన్స్ చిట్టి వ్యాపారాలను దర్జాగా నిర్వాహకులు కొనసాగిస్తున్నారు.దూరప్రాంతాల నుంచి వచ్చి ఫైనాన్స్ వ్యాపారం... పరకాల పట్టణానికి చెందిన వ్యక్తులే కాకుండా జిల్లాలోని పలు మండలాలకు చెందిన వ్యక్తులు పరకాల కు వచ్చి కూటమికట్టి జోరుగా ఫైనాన్స్, చిట్టి వ్యాపారాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్ వడ్డీ దందా, చిట్టి వ్యాపారాల్లో అధిక లాభాలు ఉండడంతో ఈ అక్రమ వ్యాపారాలు జోరుగా నడుస్తున్నాయి. ఫైనాన్స్ ల, చిట్టీల వ్యాపారులు అధిక వడ్డీలను, నెలవారి చిట్టి డబ్బులను ఈ అక్రమ వ్యాపారస్తులు ముక్కు పిండి నోటితో పలకడానికి వీలుగా లేని ఒక కుల వ్యక్తిని బూచిగా చూపే మాటలు మాట్లాడుతూ మరి డబ్బులను వసూలు చేస్తూ కాసులు దండు కుంటున్నారు. ఈ అక్రమ వ్యాపారులకు అడ్డు చెప్పేవారు ఎవరూ లేకపోవడంతో.. విచ్చలవిడిగా అక్రమ పద్ధతిలో కూడబెట్టిన డబ్బు తో మార్కెట్లో వారే తీస్మార్ఖాన్లు అనుకోవడంతో వారి ఇష్టారాజ్యమే కొనసాగుతుంది.డైలీ, వీక్లీ, నెలవారి అంటూ అధిక వడ్డీల, చిట్టి డబ్బుల వసూళ్లు...రోజువారి, వారాంతపు, నెలవారి ఫైనాన్సుల పేరిట తూతూ మంత్రంగా తీసుకున్న అనుమతులతో, ప్రభుత్వ అధికారులకు దొంగ లెక్కలు చూయిస్తూ ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ ను ఎగ్గొడుతూ.. అమాయక నిరుపేద ప్రజలకు వ్యాపారులకు బురిడీ కొడుతూ వడ్డీ వద్ద ప్రాంసరీ నోట్లలో ఖాళీలను ఉంచుతూ .. నిరుపేద ప్రజల నుంచి దర్జాగా వడ్డీలను వసూలు చేస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్, చిట్టి వ్యాపారాలను అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి చూసి చూడనట్లుగా వ్యవహ రించడంపై ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారుల అవసరాలను ఆసరాగా తీసుకొని ఇష్టారితిన అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు, అక్రమ చిట్టి వ్యాపారాలు నడిపే అక్రమార్కుల ఆగడాలు తట్టుకోలేక చిరు వ్యాపారులు, అమాయక నిరుపేద ప్రజలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది.పరకాల పట్టణ కేంద్రంగా వందల సంఖ్యలో బహిరంగంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ వడ్డీ దందా, చిట్టి వ్యాపారాలు నడుపుతూ అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారుల దోచుకుంటూ కోట్లకు పడగ లెత్తిన సదరు అక్రమ ఫైనాన్స్ వడ్డీ దందా,చిట్టి వ్యాపారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని అమాయక నిరుపేద ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. పరకాల లో జరుగుతున్న ఇల్లీగల్ ఈ అక్రమ వ్యాపారాలను మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు ఇకనైనా అక్రమ వ్యాపారాలను అరికట్టి వ్యాపారుల దొంగ లెక్కలకు కళ్లెం వేసి, వ్యాపారుల చేత సజావుగా ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ చెల్లింపులను కట్టించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సమాజాభివృద్ధిలో సామాజిక పరిశోధనలే కీలకం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి వారంరోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్.క్రిష్టయ్య హాజరై మాట్లాడుతూ సామాజిక శాస్త్ర పరిశోధనలో పరిశోధకులు సామాజిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. మరో అతిథి విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలో వాస్తవికతను ప్రతిబింబించాలని, విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనానికి పూనుకోవాలని, పరిశోధనలో వాస్తవికతను ప్రజల ముందు ఉంచాలని, సామాజిక సమస్యలకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి శ్రీను, డా.బుర్రి ఉమాశంకర్, డా.ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డి గారూ..

## జర పార్ట్‌టైం అధ్యాపకుల మొరవినండీ..!

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా మొర వినండీ అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించామని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు తెలియజేశారు. కేయూ పరిపాలనా భవనం ఎదుట ముఖ్యమంత్రి మా మొర విని మా సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఫోటోకి విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయంలో అతి తక్కువ వేతనాలకి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. మా సమస్యల పట్ల ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా స్పందించలేదు కాబట్టి మీరైనా స్పందించి మా సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం. విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్స్ స్కేల్ ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలి, అదేవిధంగా అధ్యాపక నియామకాలలో కూడా ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవటానికి ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకొని మా పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ దేవోజీనాయక్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ వినోద, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దాసు, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ రాజన్న, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ హరికుమార్, డాక్టర్ సోమశేఖర్ ,డాక్టర్ ప్రగతి, డాక్టర్ రమేష్, డాక్టర్ మయూరి శ్రీవాత్సవ, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సాయి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ విజయ, డాక్టర్ సద్గుణ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీస్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిస్తారని సెక్టార్ సూపర్‌వైజర్ స్వరూపరాణి అన్నారు. సోమవారం పర్వతగిరి ఐసిడిఎస్ వర్ధన్నపేట ప్రాజెక్టు పరిధిలోని పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ సెక్టార్ పరిధిలో పెద్దతండా గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ పోషణ పక్షం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సెక్టర్ సూపర్‌వైజర్ స్వరూపారాణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉషారాణి, అంగన్వాడీ టీచర్లు, భవాని, పద్మ, లక్ష్మి, స్వరూప, కోమలత, అనిత, సునీత, గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు, పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# ఏసీబీకి చిక్కిన ఆర్ఐ..

## - భూసర్వే కోసం రూ.26వేలు డిమాండ్

## - రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకున్న అధికారులు

చిల్పూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని చిల్పూర్ మండల కేంద్రంలో ఏసీబీ దాడి కలకలం సృష్టించింది... జిల్లాలోని చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు రైడ్ చేయగా ఆర్ఐ వినయ్ కుమార్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. భూసర్వే కోసం డబ్బులు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో సోమవారం రూ.26వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాడెండ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆర్ఐని అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇటీవలే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా చిల్పూర్ మండల కేంద్రంలో ఏసీబీ దాడులలో ఆర్ఐ పట్టు పడడంపట్ల తీవ్ర చర్చగా మారింది.



# అప్పుల బాధ..

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

పాలకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

చేసిన అప్పులు ఎలా తీర్చాలన్న భయంతో మహిళ మనస్థాపన చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాలకుర్తి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వావిలాల గ్రామానికి చెందిన అనపర్తి లచ్చమ్మ(50) కుటుంబ సభ్యులు ఇటీవల కొంతమేర భూమిని కొనుగోలు చేశారు. భూమి కొనుగోలుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలన్న కారణంతో మనస్థాపానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు మధ్యన గత కొన్ని రోజులుగా మనస్పర్థలు, ఘర్షణలు జరిగాయి. దీంతో మనస్థాపం చెందిన లచ్చమ్మ వ్యవసాయ క్షేత్రంలో చెట్టు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పెళ్లి ఇంటికి పెద్దకొడుగా నిలిచిన విష్ణువర్ధన్

చిల్పూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామనికి చెందిన ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ పొగాకుల విష్ణువర్ధన్ తన వ్యవసాయం చేస్తున్నటు వంటి ఎన్యానాయక్ తండా గ్రామ వాస్తవ్యులు శంకర్‌నాయక్ కుమార్తె స్వాతి పెళ్లి అని తెలువగా విష్ణువర్ధన్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం స్వాతి ఇంటికి వెళ్లి వారిఇంటి పెద్దకొడుకుగా రూ.40వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా, ఆచెల్లికి పెద్దన్నగా వ్యవహరించి ఆర్థికసాయం అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేసిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, మోతె మహేష్, కుటుంబ సభ్యులు తదితరులు అభినందనలు తెలిపారు.



# కాటారం వార్త

## కేటీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేసిన హైకోర్టు..!

*మహదేవపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేసినందుకు మాజీ మంత్రి కేటీఆర్‌పై పెట్టిన కేసును తాజాగా హైకోర్టు కొట్టివేసింది. మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేసినందుకు కేటీఆర్‌తో పాటు మరికొంత మందిపై మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసు నమోదైంది. అనుమతి లేకుండా ప్రాజెక్టును సందర్శించడంతో పాటు డ్రోన్ ఎగురవేశారని ఇరిగేషన్ అధికారి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ సందర్భంగా సోమవారం కేటీఆర్ తరఫు న్యాయవాది టీవీ రమణారావు కోర్టులో వాదనలు వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని, రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై కేసు నమోదు చేశారని లాయర్ కోర్టుకు వివరించారు. డ్రోన్ ఎగురవేయడం డ్యాం భద్రతకే ప్రమాదమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఇరువైపులా వాదనలు ముగిసిన తర్వాత కేటీఆర్‌పై పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## ప్రజావాణీ దరఖాస్తులకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారులకు తెలియజేసి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు రూపొందించిన ప్రజాసంబంధ కార్యక్రమమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి, త్వరితగతిన పరిష్కారం చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణీలో 8దరఖాస్తులు..

*కాటారం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి 8 దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు తెలిపారు. 8దరఖాస్తులు రెవెన్యూకు సంబంధించినవేనని తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణే లక్ష్యం.!

-మహదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి

-మహదేవపూర్‌లో ఘనంగా పోషణ పక్వాడ వేడుకలు



**మహదేవపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** రక్తహీనత నివారణే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. సోమవారం మహదేవపూర్ ప్రాజెక్ట్ లెవల్‌లో పోషణ పక్షత్స వాలు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మిత, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఏపిఎం రవీందర్‌లు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ రాధిక రక్తహీనత నివారణ గురించి వివరించారు. గర్భిణీలు మూడు నెలల నుండి తొమ్మిదవ నెల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు. అలాగే 1000రోజుల ప్రాముఖ్యత(గోల్డెన్ డేస్)ను వివరించారు.`ప్రీస్కూలు పిల్లలు 6సంవత్స రముల వరకు తప్పకుండా అంగన్‌వాడీ సెంటర్‌లోనే ఉండా లన్నారు. ప్రతి సెంటర్‌లో 20మంది పిల్లలు ఖచ్చితంగా ఉండాలని కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గృహ సందర్శనల ద్వారా పిల్లల బరువులపై అవగాహన కల్పించి, వారు ఏవిధమైన ఫీడింగ్ తీసుకోవాలో తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే ఎస్ఏఎం, ఎంఏఎం అంటే ఏంటో వివరించి చెప్పాలని తెలిపారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకు ఆకలి పరీక్షలు చేపించి, అవసరమైతే పిహెచ్‌సీకి పంపించా లని, ఒకవేళ ఆకలి పరీక్ష పాస్ అయినట్లయితే వారికి బాలమృతం ప్లస్సు ద్వారా రికవరీ చేయవచ్చని అన్నారు. అలాగే చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. రోజువారి ఆహారంలో చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. బాల్య వివాహాలు కాకుండా సమన్వయంతో పని చేయాలని అన్నారు. బాల్యవివాహాలు చేయడం మూలంగా జరిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ సుష్మిత మాట్లాడుతూ..గర్భిణీ తప్పకుండా ఐరన్, కాల్షియం మాత్రలు తీసకోవాలని అవి తీసుకునే విధానం గురించి వివరించారు. రక్తహీనత లేకుండా ప్రతి గర్భిణీ 15గ్రాములు హిమోగ్లోబిన్ పర్సంటేజ్ ఉండేలా చూసుకోవాలని వివరించారు. ఆహారపు పిరమిడ్ గురించి వివరించారు. ప్రతి కాన్పు మధ్య మూడు సంవత్సరాల వ్యవధి ఉండా లన్నారు. ఆవ్యవధిలోనే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివ రించారు. సమావేశం అనంతరం గర్భిణీలకు సీమంతాలు, మూడు సంవత్సరముల పిల్లలకు అక్షరాభ్యాసం చేపించారు. కార్యక్రమంలో మహదేవపూర్ సూపర్‌వైజర్స్ నాగరాణి, రమాదేవి, శివరాణి, భాగ్యలక్ష్మీ, వీణ, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ స్వప్న, ఎన్‌జిఓ సమ్మయ్య, అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్‌లు, తల్లులు, పిల్లలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెరువులను చెరబడుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

-కాటారం తహశీల్దార్‌కు ఫిర్యాదు



**కాటారం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** `చెరువులను చెరబడుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కాటారం మండల పరిధిలోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905ని ఉల్లం ఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్ర మార్కులు చెరువులను చెరబడుతున్నారని, సుమారు ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారని, దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆరోపించారు. కాటారం మండల పరిధిలోని పోతులవాయ్ శివారులోని నల్లగుంట, విలాసాగార్, శంకరంపల్లి , దేవరంపల్లి, పరికిపల్లి చెరువులలో మట్టి తవ్వకాలు జరుగు తున్నాయని, తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కులపై సమగ్ర విచారణ జరిపి చెరువుల పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించి మట్టిని దోచ కుంటున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కాటారం తహ సిల్దార్‌కి ఇచ్చిన వినతి పత్రంలో తెలిపినట్లు తెలియజేశారు. అధికారులు పట్టించుకోకపోతే చెరువుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుమ్మడి తిరుపతి, బొడ్డు కిషోర్, రజనీకాంత్, నరేష్‌లతో పాటుపాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-పుష్కరాల పనుల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** సరస్వతి పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మక పుష్కరాలు కావడంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ వంటి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్పటికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గోదావరి నదిలో నీటి సామర్థ్యం నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. గడిచిన 21 రోజుల నుండి నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామని, 13సెంటి మీటర్లు నీరు తగ్గినట్లు తెలిపారు. గత మే నెలలో గోదావరి నీటి మట్టం 94 మీటర్ల 540 సెంటి మీటర్లు ఉన్నట్లు తెలిపారు. నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షణ చేస్తుండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్, దేవస్థానం డిఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ప్రజల పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సామాన్యులు నిర్భయంగా పోలీస్‌స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్‌లో కార్యక్రమంలో భాగంగా ఎస్పీ గారు 18 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పిర్యాధిదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.



# సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి.!!

## భూభారతి చట్టంపై అవగాహన.

## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.

*శాయంపేట, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త)*

సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన చట్టం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 25 భూభారతి పై అవగాహన సదస్సు సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని రైతువేదికలో పరకాల ఆర్డిఓ కె నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, డి.టి ప్రభావతి పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. ఈ మేరకు రెవిన్యూ డివిజనల్ అధికారి చట్టం యొక్క వివరాలను రైతులకు, ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో) స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు అధికారులు పనిచేయాలని ఆదేశించారు..........అనంతరం ఖిఖి ఎమ్మెల్యే ఖిఖి గండ్ర మాట్లాడుతూ మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు ఈ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్, ఎమ్మెల్యే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. మండలంలోని రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, దళిత సంఘం నాయకులు, తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, ఎమ్మెల్యే సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, వ్యవసాయ శాఖ అధికారి గంగ జమున, ఆర్ ఐ రమేష్ ఖన్నా, ఏ ఈ ఓ లు అర్చన, రాకేష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న), బాసని చంద్రప్రకాష్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





## భూముల సమస్యల పరిష్కారం కోసమే భూభారతి,

### మాది రైతు ప్రభుత్వం ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 21*

రాయపర్తి మండల కేంద్రంలో భూభారతి" అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డినేడు రాయపర్తి మండలంలోని, రైతు వేదికలో రైతాంగానికి భద్రత, భరోసానూ కల్పించడమే లక్ష్యంగా రూపొందించిన భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో అధికారులతో కలిసి పాల్గొని, రైతులకు కొత్త చట్టం ఏ విధంగా భరోసా కల్పిస్తుందో స్వయంగా వివరించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భూభారతి చట్టం పై అవగాహన రైతులకు భూభారతి చట్టం విధివిధానాల పై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వివరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ, భూ సమస్యకు పాడే ఉద్దేశంతో ధరణి స్థానంలో కొత్తగా భూభారతి పోతాను తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తెలిపారు, కొత్త చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని రైతులకు ఈ చట్టం భరోసా భద్రత కల్పిస్తుందని అన్నారు, భూముల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, భూభారతి చట్టం పై అవగాహన రైతులకు భూభారతి చట్టం విధివిధానాల పై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వివరించారు, అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అనంతగిరి మండల రైతులు ఈ భూభారతి చట్టం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రేడ్డి వెంబ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### PDSU తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

సోమవారం పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో రెండో గేటు ముందు యూనివర్సిటీ ల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రభుత్వ యూనివర్సిటీలలో 1270 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు గా బోధన చేస్తున్నారన్నారు. వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని గత నెల రోజులుగా వాళ్ళు ఆందోళన చేస్తూ గత మూడు రోజుల నుండి సమ్మె చేస్తున్నారు అన్నారు. ఈ సమ్మె కారణంగా విద్యార్థులకు క్లాస్ జరగకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు యూనివర్సిటీలలో ఖాళీలు భర్తీ చేయక ప్రొఫెసర్లను నియమించకపోవడం వల్ల యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లే క్లాసులు బోధించి గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీలలో విద్యార్థుల భవిష్యత్తుకి దారులు వేశారన్నారు. స్వార్థం లేకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారితో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించి తక్షణమే వాళ్ల విధుల్లో చేరే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చర్యలు చేపట్టాలని మొగిలి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మెకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, రంజిత్ కుమార్ యూనివర్సిటీ కార్యదర్శి పవన్ కళ్యాణ్, నాయకులు ముషారాఫ్, ఆదిత్య, అరవింద్, ఠాగూర్, ఆకాష్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా విద్యాశాఖలో మండల స్థాయి, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ల ఎంపిజిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 21 :*

తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వారి ఉత్తర్వుల ప్రకారము జిల్లాలో పనిచేస్తున్న మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, తెలంగాణ మోడల్ పాఠశాలల, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల నుండి మండల స్థాయి మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ లుగా( ఎమ్మార్పీ, డి ఆర్ పి) గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల నుండి అప్లికేషన్లను ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో స్వీకరించబడును అని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లాలో గుణాత్మక విద్య అమలు చేయుటకు, ఉపాధ్యాయులకు అందించు శిక్షణలకు ఈ రిసోర్సు పర్సన్ లను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ మరియు డెమో ద్వారా వీరిని ఎంపిక చేసి, జాబితాను ఎస్సీఈఆర్టీ తెలంగాణకు ఈ నెల 28వ తేదీ లోపల అందించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. కావున ఆసక్తి కలిగిన తెలుగు మీడియం, ఆంగ్ల మీడియం !! ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు నిర్దేశించబడిన అప్లికేషన్ ఫారం ద్వారా అప్లై చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇతర సమాచారం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## కాకతీయ ప్రభుత్వ డిగ్రీ, కళాశాలలో జాతీయ సివిల్ సర్వీసుల దినోత్సవం

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 21 :*

స్థానిక కాకతీయ డిగ్రీ కళాశాల (అటనామస్), హన్మకొండలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సివిల్ సర్వసుల దినోత్సవం సోమవారం నాడు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజారెడ్డి విచ్చేసే సివిల్ సర్వీస్ అధికారుల మొక్క



నిస్పాక్షికత, నిబద్ధత, తటస్థత వంటి సుగుణాల వల్ల దేశ పాలన వ్యవస్థ స్థిరంగా, ఐక్యంగా, సమగ్రంగా కొనసాగుతూ ప్రజలకు సేవలందించడంలో శాంతి భద్రత నిర్వహణలో, విధానాలను, పథకాలను అమల కరచటంతో ముందుంటూ దేశ నిర్మాణాభి వృద్ధిలో ప్రముఖమైన పాత్రను పోషిస్తుందని, పాలన ఉన్నంత వరకు సివిల్ సర్వసుల సేవలు కొనసాగుతాయని అన్నారు. ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి. ప్రదీప్ శ్రావణ్ సివిల్ సర్వీసుల చారిత్రిక నేపథ్యం గురించి వివరించగా, అధ్యాపకుడు డాక్టర్ దేవుడు నాయుడు సివిల్ సర్వీసుల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఏ. వెంకటరమణ, అర్థశాస్త్ర అధ్యాపకులు విభాగం డా. రవీందర్, డాక్టర్. ఇందిరాదేవి డాక్టర్ జి. కిషోర్ కుమార్ గ్రంథ పాలకుడు భరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సీతారాములు, అధ్యాసకులు శ్రీదేవి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సమ్మయ్య, రాజేందర్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

**భూ భారతి చట్టంపై ప్రజలు, రైతులు అవగాహన కలిగి ఉండాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా గ్రామస్థాయిలో విస్తృతంగా అధికారులతో ప్రజలకు అవగాహన సదస్సులు చేపడుతుంది. ఈ క్రమంలో సోమవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడిమల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.పాల్గొన్నారు.భూ భారతి చట్టం 2025 వలన ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని,రైతులు, ప్రజలు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహశీల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తాహశీల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతా యని తెలిపారు. రెండింతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. 2014 సంవత్సరంలో సాదాబైనమా కోసం కానీ 2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఆర్డీఓ వెంకటేష్,తాహశీల్దార్ విజయభాస్కర్, సంబంధిత శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ఇలాకాలో భూభారతికి అనూహ్య స్పందన

**ఆనందం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు**

**అవగాహన సదస్సులో పెద్ద ఎత్తున దరఖాస్తులు**



**ములుగు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం ములుగు జిల్లాలో అనూహ్య స్పందన కనిపిస్తుంది. బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలో ధరణిలో లోపాలు ఉండి ప్రజలు అనేక భూ సమస్యలను ఎదుర్కొన్నారు. వాటిని పరిష్కరించే దిశగా రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసింది. రేవంత్ సర్కారు గత పదిహేనే ళ్లుగా ధరణి సందర్భంగా రైతులు పడ్డ ఇబ్బందులను పరిష్కరించే దిశగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారు. ములుగు జిల్లా మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లాలో భూ సమస్యలు అనేకంగా ఉన్నందున, మంత్రివర్గాన్ని ఒప్పించి మొదట ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసేందుకు కృషి చేశారు. ఇటీవల వెంకటాపూర్ మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సుకు మంత్రి సీతక్కతోపాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ శాఖ మంత్రి కొండ సురేఖ, అధికారులు హాజరయ్యారు. ములుగు జిల్లాలో గత నాలుగు రోజుల నుండి ఆయా గ్రామాల్లో చేపడుతున్న భూభారతి చట్టం అవగాహన కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను అధికారు లకు రాతపూర్వకంగా వివరిస్తున్నారు. పైలట్ పద్ధతిన రాష్ట్రంలోని కొన్ని మండలాలని భూభారతి చట్టం కింద ఎంపిక చేసిన ప్రభుత్వం ప్రయోగాత్మ కంగా పరి శీలించనున్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మండలాల్లో అవగాహన సదస్సుల ద్వారా రైతుల నుంచి వచ్చే సమస్యలను స్వీకరించి వాటిని పరిగణలోకి తీసుకొని భూభారతి పోర్టల్ ను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. ధరణి పోర్టులో ఉన్న అన్ని రకాల లోపాలను చెక్ పెట్టే విధంగా భూభారతి మార్గదర్శకాలను రూపొం దించారు. మొత్తం 22 సెక్షన్లు 19 నిబంధనలతో ఈ చట్టం రూపొందించగా చట్టం అమలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం ఏర్పడనుంది. ధరణి స్థానంలో కొత్త భూ హక్కుల రికార్డు రానున్న నేపథ్యంలో తప్పులను సవరించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. నిర్ణీత కాలవ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ చేసే సమయంలో ఆ భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా జత చేసి సరిహద్దు వివాదాలకు ఆస్కారం లేకుండా 30 రోజుల్లో విచారణ చేపట్టి భూమి పై హక్కులు కల్పిస్తారు. కొంతకాలం తర్వాత ప్రతి భూమికి భూధార్ నంబరు సైతం జారీ చేసి హక్కుల రికార్డులు నమోదు చేస్తారు. గ్రామాల రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించి గ్రామస్థులు రెవెన్యూ రికార్డుల నిర్వహిస్తారు. ములుగు మండలం లోని మల్లంపల్లి, వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవి పేట గ్రామాలలో సోమ వారం జరిగిన రెవెన్యూ అవగాహన సదస్సులకు పెద్ద ఎత్తున రైతులు హాజరై దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సదస్సులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసి వారి ద్వారా దరఖాస్తులు స్వీకరించి రసీదులు సైతం అందజేస్తున్నారు. భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు తీరుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రవళికను పరామర్శించిన మంత్రి సీతక్క

*ములుగు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :*



హనుమకొండ లోనీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండారుపల్లి కి చెందిన రవళికను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం పరామర్శించారు.ములుగు ఆసుపత్రిలో కాన్పు సమయంలో బిడ్డను కోల్పోయిన రవళిచికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకొని వైద్యం చేసే ఆసుపత్రి వైద్యులతో రవళిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూవైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. శిశువు మృతి పట్ల విచారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు బాధ్యు లైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

.అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.



**ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిరక్ష్యంల్ల చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వ హించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధి.కంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యా లయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులపై నిరక్ష్యంల్ల వద్దు...

అధికారులను హెచ్చరించిన

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.



**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిరక్ష్యంల్ల చేయకుండా సత్వరమే పరిష్క రించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు వాటర్ క్యూరింగ్ చేయరా ?

*వెంకటాపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో లక్ష్మీదేవి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు కు వాటర్ క్యూరింగ్ చేపట్టడం లేదు. తీవ్రమైన ఎండల కారణంగా నీళ్లు పట్టకపోవడంతో రోడ్డు నాణ్యత ప్రమాణాలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం గ్రామంలో ని ప్రధాన రహదారి లో 60 మీటర్ల దూరం సిసి రోడ్డు ఏర్పాటు చేశారు. రోడ్డుపై వరిగడ్డి వేసి రెండు రోజులు వాటర్ క్యూరింగ్ చేసిన సదరు కాంట్రాక్టర్ సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వాటర్ క్యూరింగ్ చేయలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొన సాగితే రోడ్డు మన్నిక దెబ్బతింటుందని ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై నీటితో క్యూరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం

బిఆర్ఎస్ నాయకులతో కలిసి రజితోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ...ఖాసీందేవ్ పేట గ్రామం నుండి కార్యకర్తలు భారీగా తరలి రావాలిటిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి

**ములుగు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని ఖాసీందేవ్ పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి హాజరై ఈనెల 27న జరగబోయే భారీ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యకర్తలతో కలిసి రజితోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఖాసీందేవ్ పేట, రామయ్యపల్లి, రాంనగర్ తండా, గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తే ఉపేక్షించేది లేదు

గోవుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం.

మూగ జీవాలు తరలిస్తున్న డిసిఎం వాహనం పటివేత.

27 పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు.

గో అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

సిఐ అనుముల శ్రీనివాస్

**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 21, ప్రభాత వార్త :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రోహీర్ క్రాస్ వద్ద ఆదివారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనంలో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి 27 పశువులను వాటి కాళ్ళు విరిసి మూగ జీవాలకు ఎలాంటి మేత, తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా హింసించి కబేళాలకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో పట్టుకున్నారు. పశువులను వెటర్నరీ వైద్యుల తో వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పశువుల సంరక్షణ కోసం భూపాలపల్లి రాంపూర్ గోశాలకు తరలించారు. ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ, ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్,ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి రోహీర్ చేక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న,డిసిఎం వాహ్నన ఆపీ తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు, పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి



మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 27 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అన్నారు. నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతిపై విచారణ జరిపించాలి

బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..

ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల

**ములుగు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతిపై విచారణ జరిపించి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ములుగు ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి నిర్వహణపై ఇప్పటికే అనేక విమర్శలు ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. పసికందు మృతిపై తక్షణమే విచారణ చేసి వైద్య సేవలో నిర్లక్ష్యం, జాప్యం వహించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ఆమె కోరారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండే ములుగు జిల్లా కలెక్టర్ నెలకు ఒకటి రెండు సార్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఉమర్, మండల సంయుక్త కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

## మండలంలో పౌరసరఫరాల అధికారుల దాడులు.

48 సిలిండర్లు స్వాధీనం

12 మంది పై కేసులు నమోదు.

పౌరసరఫరాల జిల్లా అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలో పౌరసరఫరాల జిల్లా అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్, పౌరసరఫరాల డిప్యూటీ తాహసిల్దార్ సతీష్ తో కలిసి, గోవిందరావుపేట మండల కేంద్రంలో, పసర చౌరస్తా పరిధిలో ఉన్న కిరాణా షాపులు, హోటల్స్, టీ స్టాల్సు, చికెన్ సెంటర్లను తనిఖీ చేసి 48 సిలిండర్లను స్వాధీన పరచుకున్నామని, 12 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మండలంలోని, పసర లో సోమవారం నాడు, వివిధ హోటల్లు, గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపులు పైన చికెన్ సెంటర్స్ , టీ స్టాల్స్, కిరాణా షాపులలో అక్రమంగా నిలువ చేసి వాడుతున్న వారిపై సివిల్ సప్లై జిల్లా అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్, డిప్యూటీ తాసిల్దార్ పౌరసరఫరా ములుగు, ఏటూరు నాగారం సంయుక్తంగా తనిఖీ చేసి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ఆర్డర్ 2000 ప్రకారంపసర గ్రామంలో ఉన్న వివిధ షాపులలో, హోటలలో, టీ స్టాల్స్, చికెన్ సెంటర్లలో 44 సిలిండర్లు స్వాధీనపరచుకు మనీ, అదేవిధంగా గోవిందరావుపేటలో రెండు కిరాణా షాపులలో నాలుగు సిలిండర్లు స్వాధీనం స్వాధీన పరచుకున్నామని తెలిపారు. మండలంలో షాప్ యజమానుల నుండి 48 సిలిండర్లు స్వాధీనం పరచుకున్నామని, 12 మంది యజమానులపై కేసు నమోదు చేసేమని తెలిపారు. తదుపరి డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హోటల్, చికెన్ సెంటర్ యజమానులకి డొమెస్టిక్ సిలిండర్ వాడవద్దని కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు.

## ప్రమాదాల నివారణకు అందరి బాద్యత

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 21**



ప్రమాదాల నివారణకు అందరు బాద్యత అని హైవేరోడ్డుపై వాహనాలు నడిపే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని పోలీసులు చూచించారు. తాడ్వాయి నుంచి పస్రామధ్యలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి, ప్రజలు, యువకులు, వాహనాన్ని నడిపేక్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యంతాగి వాహనాన్నీ నడపరాదని ఈక్రమంలో వాహనం వేగం పెరుగు తుందన్నారు .అంతేకాకుండా మూలమలుపులు బాగా ఉన్నాయని ట్రాక్టర్ తొసదునుచేయించారు వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు చెట్లతో మూలమలుపు కమ్ముక పోతె కనిపించవన్నారు. ఈవిదంగా కూడప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. తాడ్వాయి నుంచి మొదలుకుని పస్రాదాక రోడ్డు భద్రత పాటించాలని ప్రయణికులను కోరారు.

## షెడ్యూల్ ఏరియాలో గిరిజన సొసైటిలదే మైనింగ్ అధికారం.

.ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేసా, ఎల్టిఆర్ చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వం..

కార్పొరేట్ కంపెనీలకు ఇసుక క్వారీలను కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపాటు..

నూతన ఇసుక విధానం తో ఆదివాసీలకు అన్యాయం జరుగనుందని ఆవేదన..

షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే...

సమతా జడ్జిమెంట్ ని ఉల్లంఘిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

పేసా గ్రామ సభలదే అంతిమ నిర్ణయం..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**షెడ్యూల్ ప్రాంతం లోని నీళ్లు, నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంది పోట్ల వలే దోచు కుంటున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. సోమవారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ఇసుక పరస్పర సహకార సంఘాలు ధర్నా కార్యక్రమం నిర్వహించాయి.ఏజెన్సీ జిల్లా అయిన ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన ఇసుక సొసైటిలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గోదావరి నది లోని ఇసుకను కారు చౌకగా ప్రభుత్వం కాజేస్తోందని నర్సింహా మూర్తి ఆరోపించారు. ప్రభుత్వం తేనున్న నూతన ఇసుక పాలసీ షెడ్యూల్ చట్టాలు అయిన ఎల్ టి ఆర్, పేసా చట్టాలను కాలరాసి, ఆదివాసీలకు అన్యాయం చేసేలాగా ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు .మైన్స్ అండ్ మినరల్స్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్(ఎంఎంఆర్డి ) చట్టం లోని సెక్షన్ 11(5) ప్రకారం ఐదో షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వం లేదా ఇతర వ్యక్తులు మైనింగ్ చేసే అధికారం లేదని చెప్తోందని అన్నారు.ఎల్టిఆర్ చట్టంలోని సెక్షన్ 3(1) (ల్యాండ్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్ ) ప్రకారం ప్రభుత్వం లేదా ఇతరులు ఎటువంటి మైనింగ్ అధికారాలు కలిగి లేరని చట్టం చెప్తోందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం లేదా ఇతరులు మైనింగ్ చేసే అధికారం కలిగి లేరని, ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమతా వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో దేశ సర్వోన్నత రాజ్యాంగ ధర్మాసనం జడ్జిమెంట్ ఇచ్చిందని ప్రభుత్వానికి ఆయన గుర్తు చేశారు. షెడ్యూల్ ఏరియాలో గిరిజన సహకార సంఘాలకు మాత్రమే మైనింగ్ చేసే అధికారం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన ఇసుక పాలసీ వల్ల గిరిజన సహకార సంఘాలకు తీవ్ర అన్యాయం జరిగేదిగా ఉందన్నారు.కార్పొరేట్ కంపెనీలకు మైనింగ్ అనుమతులు ఇచ్చే విధంగా నూతన విధానాన్ని రూపొందించారని అన్నారు.నూతన ఇసుక పాలసీని షెడ్యూల్ ఏరియాలో అమలు చేయవద్దని ప్రభ్యత్వాన్ని కోరినారు.ఇది రాజ్యాంగ వ్యతిరేఖ చర్య అన్నారు.ఏజెన్సీ ప్రాంతం నుండి ప్రభుత్వ ఖజానాకు ప్రతి యేటా ఇసుక నుండి రెండు వేల కోట్ల రూపాయలు చేరుతొందని తెలిపారు. 2013 లో అప్పటి ధరలకు అనుగుణంగా ఒక క్యూబిక్ మీటర్ కు రెండు వందల ఇరవై రూపాయలు నిర్ణయించారని అన్నారు. పెరిగిన ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఒక క్యూబిక్ మీటర్ కు 450 రూపాయలకు పెంచాలని గిరిజన సహకార సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా క్యూబిక్ మీటర్ కు 600 రుపాయలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మైనింగ్ ద్వారా సీనరేజ్ ముప్పై శాతం వస్తోందని అన్నారు. సీనరేజ్ నిధులను గత ప్రభుత్వం డీఎంఎఫ్టి (డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్ట్ ఫండ్ ) గా మార్చి ఆ నిధులను జిల్లాలోని అన్ని మండలాలకు కలెక్టర్ వినియోగిస్తున్నారని తెలిపారు.డీఎంఎఫ్టి ని రద్దు చేసి ఇసుక మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంత స్థానిక గ్రామపంచాయతీ లకు సీనరేజ్ నిధులను కేటాయించడం ద్వారా న్యాయం జరుగుతుందని వారు అన్నారు. ఇసుక తీయడం ద్వారా భూ గర్భ జలాలు అడుగంటి పోతున్నాయని అన్నారు. స్థానికంగా త్రాగు నీటి, సాగు నీటి బోరు బావులు ఎండి పోతున్నాయని తెలిపారు. దీన్ని అదిగమించడానికి నీటి కుంటలు కట్టడం, చిన్న ప్రవాహాలకు అడ్డుకట్ట వేయడం, ఇంకుడు గుంతలు తవ్వించడం వంటి కార్యకలాపాలు చేయడం ద్వారా భూ గర్భ జలాలను స్థిరకరించ వచ్చని తెలియజేసారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో పేసా గ్రామసభలదే అంతిమ నిర్ణయం అన్నారు. పేసా చట్టాన్ని ఉల్లంఘించి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలనే ప్రభుత్వ ఆలోచన విరమించు కోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న విధానాన్ని కొనసాగించాలని,దీని ద్వారా మాత్రమే ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. నాలుగు ఏళ్ల నుండి ఇసుక బిల్లులు ఇవ్వక పోవడంతో గిరిజన సొసైటిలు అప్పుల ఊబిలో కూరకపోయామని అన్నారు.పాత బిల్స్ తక్షణమే మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. సొసైటీ సభ్యులకు జీతబాత్యాలు చెల్లించాలని అన్నారు.ఎల్ టి ఆర్, పేసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు.కాంట్రాక్టర్ విధానం ద్వారా ఇసుక ను తరలించుకు పోవాలని చుస్తే ఏజెన్సీ ప్రాంతం నుండి ఒక్క ఇసుక రేణువు కూడా తీసుకో పోనివ్వే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నాయకులు ముర్రం రాజేష్,కుంజ మహేష్, ముర్రం రామలక్ష్మి, వాసం రజని, సుభద్ర, జ్యోతి,కుమారి, ఏజెన్సీ మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు..



# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక

### భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయంజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

*కొత్తగూడ ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ 2025, అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో రైతులకు రైతు వేదికలో భూ భారతి పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ 2025, చట్టంన్నారు జిల్లా కలెక్టర్,తెలంగాణ రాష్ట్ర ప్రతి ష్టాత్మకంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణ, స్థానిక తహ సిల్దార్లు రమాదేవి,సత్యనారాణ, ఎంపిడిఓలు రవీంద్రప్రసాద్ బి.అప్పా రావు,తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు. జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు.పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంన్నారు. వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలోఅందించాలి.

**నిర్దేశించిన గడువులోగా యూనిఫామ్ అందించాలి.**

**సకాలంలో అందించుటకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలి.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫాంలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి మ్మలతో కలిసి డిఆర్డిఓ కౌసల్యా దేవి, డిఇఓ జ్ఞానేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఎంఈఓ లు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, కిచెన్, భోజనశాల, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇస్తోందన్నారు. యూనిఫాంలో తయారీ ప్రక్రియ వేగవంతం చేసి మే 20 తేదీలోగా సిద్ధం చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఎం, ఏవో రామచంద్రరావు ఎడిఎంసీ, టీఎంసీ రమేష్, సి ఓ లు ఆర్ పి లు, స్టచింగ్ ఎస్హెచ్జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### ప్రజావాణిలో 120 దరఖాస్తుల స్వీకరణ

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించుటకు అధికారులు ఇచ్చేయాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి మ్మ, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో!!శాఖల వారీగా 120 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 45 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 75 దరకాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డిసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రణాళిక బద్దం గా వ్యవహరించండి

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి సానిటేషన్ మలేరియా విభాగాల అధికారులతో సమీక్ష...

### రాంపూర్ డంప్ యార్డ్ లో చెత్త నిర్వహణ పై విభాష సొల్యూషన్స్ ప్రతినిధులతో సమావేశం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

డిసిల్టేషన్ ప్రక్రియ ను సమర్థవంతం గా నిర్వహించడానికి ప్రణాళిక బద్దం గా వ్యవహరించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి శానిటేషన్ సంబంధ అంశాలపై సమీక్షి ంచారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి) సూచించిన నేపథ్యంలో ఇప్పటి నుండే అందుకు అనుగుణం గా ముందస్తు చర్యలు చేపట్టడానికి శానిటేషన్ అధికారులు ప్రణాళిక బద్ధంగా సంసిద్ధంగా ఉండాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లు టాస్క్ టీం లను తయారు చేసుకొని వార్డుల వారిగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని 66 డివిజన్ ల వ్యాప్తంగా ఉన్న చిన్న పెద్ద నాలాల్లో డిసిల్టేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఇందుకు సంబంధించి డిసిల్టేషన్ కంటే ముందు తర్వాత ఫోటోలను తీసిపెట్టుకోవాలని 100!! గార్బేజ్ కలెక్షన్ జరగాలని చెత్త తరలింపు వాహనాలకు సంబంధించిన పిన్ పాయింట్ ప్రోగ్రాం లాగ్ బుక్ లను నిర్వహించడం తో పాటు అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు ఉండేలా చూడాలని ఇప్పటినుండే ట్రేడ్ వసూళ్ల ను చేపట్టాలని ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ప్లాస్టిక్ ను నియంత్రించడానికి చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించి సంబంధిత దుకాణదారులు చెత్తను బయట వేయకుండా రెండు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని చెత్త సేకరణ తరలింపుకు డిసిల్టేషన్ ద్వారా వచ్చే సిల్ట్ తరలింపుకు వేరు వేరు వాహనాలను వినియోగించాలని వాహన మరమత్తులు ఏర్పడినపుడు వెంటనే పరిష్కరించేలా చూడాలని అవసరం మేరకు కమర్షియల్ కలెక్షన్ కోసం 2 3 వాహనాలను వినియోగించాలని సెప్టిక్ ట్యాంక్ లకు సంబంధించిన అన్ని రకాల వాహనాలను రీషెడ్యూల్ చేసి జీ పి ఎస్ ఏర్పాటు చేయించి కేటాయించాలని ప్రత్యామ్నాయ డంప్ యార్డ్ కోసం ఆలోచించాలని రాం పూర్ డంప్ యార్డ్ లో మరో బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు కోసం టెండర్లు పిలవాలనిమేయర్ అన్నారు. అంతకు ముందు రాంపూర్ డంప్ యార్డులో చెత్తను నియంత్రించడానికి చేపట్టాల్సిన చర్యల పై ఏర్పాటు చేసిన సమావేశం లో విభాషా సొల్యూషన్ ప్రతినిధులు హాజరై చెత్త ను నియంత్రించడానికి చేపట్టాల్సిన చర్యలను మేయర్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ వేసవి కాలంలో డంప్ యార్డ్ లో చెత్త నుండి వచ్చే పొగను నియంత్రించడానికి నీటిని చల్లడంతోపాటు ప్రస్తుతం నిల్వ ఉన్న చెత్తను రోజువారి చెత్తతో కలపకుండా వేరుగా ఉంచాలని ప్రతినిత్యం వచ్చే తడి పొడి చెత్తలో పొడి చెత్త వాటా 3040!! వరకు ఉంటుందని ఇట్టి పొడి చెత్తను సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలించడం ద్వారా రోజువారి చెత్తను గణనీయంగా తగ్గించవచ్చునని తడి చెత్తను ఎరువుగా మార్చవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ హెల్త్ ఇన్స్పెక్టర్లు మధుకర్ బలభద్ర రవి కన్సల్టెంట్ ప్రతినిధులు వెంకట్ రెడ్డి సతీష్ రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## మార్వాడీ లపై నిఘా కరువు

*(పరకాల ప్రభాతవార్త)*

ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని రాజస్థాన్ మార్వాడీలు సామాన్య ప్రజల సొమ్ముతో ఆటలాడుతున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో డబ్బులు సరిపోక పోవడం తో తమకున్న బంగారు నగలు తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకుంటూ ఉన్నారు. మరికొందరు కొత్త నగలు చేయించుకోవడానికి రాజస్థాన్ మార్వాడిని ఆశ్రయిస్తూ వారి వద్ద నగలను తయారు చేసుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా రాజస్థాన్ మార్వాడీలు పట్టణంలో దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని లావాదేవీలు జరుగుతూ వస్తూ తీరా డబ్బులు బంగారం జమ కాగానే బోర్డు తిప్పేస్తూ సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల కాలంలో రాజస్థాన్ నగల వ్యాపారులు ప్రజల నుంచి డబ్బులు బంగారం భారీగా సేకరించి,వారి సొంత రాష్ట్రానికి బంగారం,డబ్బుతో పరారయ్యారు.వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేయగా డబ్బు నగదు ఇవ్వడానికి నాకు సమయం పడుతుందని సమాధానం ఇవ్వడంతో బాధితులు ఆందోళనలో గురయ్యారు.అంతేకాకుండా కొందరు రాజస్థాన్ మార్వాడీలు ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు కట్టకుండా డూప్లికేట్ బిల్లులను ప్రజలకు ఇస్తూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్నారు. నగలు కొనుగోలు చేసిన వారికి జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వానికి జీఎస్టీ ఎగ్గొడుతున్నారు. కొందరు స్థానిక నాయకులు అండదండలతో రాజస్థాన్ మార్వాడీలు చెలరేగిపోతున్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు.ఇదే అదునుగా చూసి రాజస్థాన్ బంగారం కుదువ పెట్టుకొని అధిక వడ్డీలు వసూలు చేసి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. చేసిన అప్పులకు అధిక వడ్డీతో ఎక్కువ అవడంతో కుదవ పెట్టిన బంగారం వారే లాక్కోవడం తో ప్రజలు ఏమీ తోచని స్థితిలో ఉండిపోతున్నారు.పట్టణంలో సుమారు నాలుగు రాజస్థాన్ మార్వాడీల నగలు దుకాణాలను గత నాలుగు ఐదు సంవత్సరాల కింద ఏర్పాటు చేసి ప్రజలతో లావాదేవీలు జరుపుతున్నారు. ప్రజలు బంగారం తాకట్టు పెట్టి కొత్త నగలు చేసుకుంటూ వారిని నమ్ముతూ వస్తున్నారు. వారి బంగారం భద్రమే అని ఇటీవల జరుగుతున్న సంఘటన చూసి ప్రతి ఒక్కరు వారిని బంగారాన్ని విడిపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బంగారంపై రుణాలు తీసుకోవడానికి సమయం పట్టడంతో రాజస్థాన్ మార్వాడీలను అమాయక ప్రజలు ఆశ్రయించి మోసపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి రాజస్థాన్ మార్వాడి నగల వ్యాపారస్తులపై నిఘా పెట్టి వారి బిల్లులను రిజిస్టర్లు పరిశీలించవలసిందిగా పలువురు ప్రజలు కోరుతున్నారు.

## వార్త కథనానికి స్పందన

### బిడ్డను కోల్పోయిన తల్లిని పరామర్శించిన మంత్రి

### వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది

### కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*




ఇటీవలే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిరక్ష్యంగా కాన్పు సమయంలో పసికందు మృతిచెందగా.. ఆ పసిబిడ్డ మృతదేహంతో మంత్రుల పర్యటనలో పసికందును చూపిస్తు కుటుంబసభ్యులు నిరసన తెలిపిన ఘటన జిల్లా వ్యాప్తంగా తెలిసిందే.. ఖిచిన్నారి ప్రాణం.. మంత్రులకు భారంఖి అనే వార్త కథనానికి మంత్రి సీతక్క వెంటనే స్పందించారు. కాన్పు సమయంలో బిడ్డను కోల్పోయిన రవళి హనుమకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు సోమవారం రవళి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి మంత్రి సీతక్క చేరుకుని రవళి ని పరామర్శించారు. రవళి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య చికిత్స ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే బిడ్డను కోల్పోయినందుకు ప్రభుత్వం తరఫున కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.



## టిఆర్ఎస్ పార్టీ నాయకుల పనితీరు సిగ్గుచేటు

### సిల్వర్ జూబ్లీ పేరుతో ఘరానా మోసం.....

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజోత్సవ సభ ఏర్పాట్ల పేరు మీద రైతులకు చెందిన భూములను దేవాదుల ఆయకట్టు ద్వారా వచ్చే కాలువలను ధ్వంసం చేస్తూ, విచ్చలవిడిగా పంట పొలాలను చెడగొడుతూన్నారని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామ శివారు మరియు హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి గ్రామ శివారు లోని మైసమ్మ వాగు మరియు మండల, గ్రామాల మధ్య హద్దులను సూచించే హద్దులను సభ కోసం తీసివేయడం దుర్మార్గమైన చర్య అని, కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు ఇచ్చిన ఫిర్యాదుల ప్రకారం సోమవారం రోజున ఎల్కతుర్తి మండలం తో పాటు హసన్ పర్తి ధర్మసాగర్ దేవాదుల ప్రాజెక్టు పరిసరాల ప్రాంతాలను సరిహద్దు గ్రామాల ప్రజలతో స్వయంగా సభా స్థలాన్ని పరిశీలించారు.. ప్రభుత్వం ఏదైతే సభ కోసం పర్మిషన్ ఇచ్చినదో, దానికంటే ఎక్కువగా రైతుల భూములను చెడగొడుతూ రాక్షసానందం పొందడం బిఆర్ఎస్ పార్టీకే చెందుతుందని అన్నారు.. టిఆర్ఎస్ పార్టీ ఇంకా అధికారములో ఉన్నట్లుగా నిదురమత్తులో ఉన్నారని అన్నారు అలాగే హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక పారిశ్రామికవేత్తలను గురిచేస్తూ సభ కోసం విరాళాలు ఇవ్వాలని కోరడం సిగ్గుచేటని అన్నారు..ఉద్యమ పార్టీ అనే గొప్పలు చెప్పడం కాదు , సభల పేరు మీద కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తూ బడ వ్యాపారవేత్తలను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను మీ సభల కోసం వాడుకోవడం దిక్కుమాలిన చర్య అని ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, రైతుల భూములను, సరిహద్దు గ్రామాల హద్దులను అనుమతులు లేకుండా తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, స్థానిక ఎమ్మార్వో, ఇరిగేషన్ సంబంధిత శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే నాగరాజు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనరెడ్డి, పీసీసీ సభ్యులు అశోక్ రెడ్డి, మాజీ సింగల్ గుండు అధ్యక్షులు గోలీ రాజేశ్వరరావు హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పొరెడ్డి మహేందర్ రెడ్డి, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యఅర్బియు జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి

*నడికూడ, ఏప్రిల్ 21,ప్రభాతవార్త*

హనుమకొండ జిల్లా నడికూడ మండల లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్వితీయ వార్షికోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిఆర్టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, శ్రీ సాయి ట్రస్ట్ అధ్యక్షులు వేముల ప్రభావతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని అన్నారు మాజీ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని వసతులు కల్పించబడి ప్రైవేట్ పాఠశాలకు దీటుగా రూపొందించబడిందని, తల్లిదండ్రులు అందరూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని అన్నారు. వేముల ప్రభావతి మాట్లాడుతూ శ్రీ సాయి ట్రస్ట్ ద్వారా చర్లపల్లి పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అతిథులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను, గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ,పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ ఖ,నందిపాటి సంధ్య,రమేష్, ఆయాలు సరోజన, రమ, సుశీల, అరుణ, మరియు విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జె ఎస్ ఆర్ చలివేంద్రాలను ధ్వంసం అమానుషం:

### బిజెపి యువ నాయకుడు సాయి తేజ

*దేవరపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

జె ఎస్ ఆర్ చలివేంద్రాలను ధ్వంసం చేయడం బిజెపి యువ నాయకుడు అయితే సాయి తేజ అమానుషం అన్నారు. సోమవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో భాగంగా



హుస్నాబాద్ నియోజకవర్గ మొత్తం చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడంలో తన వంతు సేవ చేయడం జరుగుతున్నది. కొందరు దుండగులు చలివేంద్రంలోని వాటర్ కూలర్లు ను, జె ఎస్ ఆర్ ఫ్లెక్సీలను చింపివేయడంతో పాటు ధ్వంసం చేయడం సామాజిక సేవకు అడ్డంకులు వేస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు




## డ్రగ్స్ మమ్మారి వల్లతరం నాశనం డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత;

### ఎమ్మెల్సీ కోదండరాం

*భీమదేవరపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారి వల్ల ఒకతరమే నాశనం అవుతుందని ఎమ్మెల్సీ కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రోజున భీమదేవరపల్లి మండలం మాణిక్య పూర్ గ్రామంలో జేఏసీ ఆధ్వర్యంలోడ్రగ్స్ పై పోరు యాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ప్రభుత్వ నిషేధిత పదార్థాలైన డ్రగ్స్ గంజా గుట్కా లాంటి పదార్థాలకు యువత ఆకర్షితమై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ లాంటి పదార్థాలకు అలవాటు పడిన పిల్లల ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలు ప్రశాంతతను కోల్పోయిఆర్థికంగా సర్వ నాశనం అవుతుందని కుటుంబాలే విచ్ఛిన్నమవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై పూరి యాత్ర పట్టడం అభినందనీయమని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాల చైర్మన్ లింగమూర్తి హుస్నాబాద్ నియోజకవర్గ జేసీసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య మేకల వీరన్న మాట్ల వెంకట్ స్వామి బొమ్మిశెట్టి శివయ్య ఏపీఎం దేవానంద్ మాజీ సర్పంచ్ రాజయ్య ఏదిలాపురం తిరుపతి చెప్యాల ప్రకాష్ సతీష్ సదానందం నాగమణి కరుణాకర్ బాలచందర్ ఉప్పల కుమారస్వామి గాండ్ల పద్మ లక్ష్మీ ఖ శ్రీదేవి షబానా తాళ్లపల్లి అశ్వరాథం జగన్ ఐలయ్య చల్లపల్లి కుమార్ మహిళా సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు

## చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్

*భీమదేవరపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని సన్నిధిలో కాంగ్రెస్ నాయకులు చీరలు పంపిణీ చేశారు. సోమవారం రోజున మంత్రి పొన్నం దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, తో పాటు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు నాయకురాలు వీరభద్రునికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బొక్కల స్రవంతి, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పునూరి సుహాసిని, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదపాక శారద, అన్నపూర్ణ అంబాల రజిత, కళావతి, కుమారస్వామి,మాడుగుల సంపత్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే "భూ భారతి"

*పాలకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలు అన్ని తీరుతాయని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూ భారతి చట్టం)పై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. భూ అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతులను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూనక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు. అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో రాములు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాలకుర్తి ఉన్నత పాఠశాలను సందర్శించారు. రూ.30లక్షలతో చేపట్టిన పహరి గోడ, టాయిలెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



# రిసోర్స్‌పర్సన్ దరఖాస్తులకు ఆహ్వానం

*జనగామ టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

ఆసక్తి గల ప్రభుత్వ ఉపాధ్యాయుల నుండి డీఆర్పీ/ ఎంఆర్పీ లుగా ఉపాధ్యాయులకు శిక్షణ అందించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు, అందరికీ గుణాత్మక విద్యాసాధన కోసం, వివిధ సర్వేలలో పడిపోతున్న విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందని, ఈ శిక్షణ కోసం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో రిసోర్సు పర్సన్లుగా వ్యవహరించుటకు ఆసక్తిగల గెజిటెడ్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 24వ తేది చివరి రోజు అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపిక కమిటీ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈనెల 28వ తేదీవరకు రిసోర్స్ పర్సన్ల ఎంపికలు పూర్తి చేస్తారన్నారు. జిల్లాస్థాయిలో 4 జీహెచ్ఎం, 4ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంలు, 36మంది స్కూల్ అసిస్టెంట్‌లు, 10మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, అలాగే మండలస్థాయిలో 8మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు అవసరమవుతారన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు సూచించిన దరఖాస్తు ఫారం ద్వారా ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తులను మండల రిసోర్సు పర్సన్ల కోసం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో, జిల్లా రిసోర్స్ పర్సన్ల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించగలరని ప్రకటన ద్వారా తెలిపారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

## -డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి

*నర్మెట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని గండిరామారంలో ఐకెపి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని పార్టీనాయకులతో కలిసి సోమవారం నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలుసంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా సన్న వడ్లకు రూపాయలు 500బోనస్‌తో పాటు మద్దతు ధర ప్రకటించారని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజ బోయిన లక్ష్మీనారాయణ, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ఏసర్ల అంజయ్య, సిసి గద్దల కనకరాజు, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుప్పుడు వాణి, జినుక లక్ష్మీ నాయకులు చెవుల పరశురాములు యాదవ్, భామండ్ల పెళ్లి రాజు, తూప్పుడు ప్రభాకర్, గద్దల యాకూబ్, కిరణ్ కుమార్, సుదర్శనం, హమాలీ సంఘం రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

*పాలకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం చేపట్టిన ఉద్యోగమేలకు పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల నుంచి భారీగా యువతీ యువకులు తరలివచ్చారు. సుమారు వంద కంపెనీలు ఈ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించగా వందల సంఖ్యలో యువకులు కొలువులు సాధించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొలువుల జాతరను ప్రారంభించి ఉద్యోగార్థులతో ముచ్చటించారు. వారి అర్హతలు, అవకాశాలపై చర్చించారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్, బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళ నిర్వహించారు. 1600మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో సుమారు 500మందికి కొలువులు దక్కాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్, ఈదురి ఐలయ్య, నర్సింహ నాయక్, మాజీ జడ్పీటీసీలు పస్నూరి శ్రీనివాస్, పల్లా సుందర్ రాం రెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్, సుధీర్, మాజీ ఎంపిపిలు నల్లా నాగిరెడ్డి, బస్వ మల్లేష్, మాజీ బిదిది చైర్మన్ గాంధీ నాయక్, జీసీసీ చైర్మన్ అశోక్ రెడ్డి, కారుపోతుల వేణు, ముస్కు రాంబాబు, ఎన్నమనేని శ్రీనివాస్, సంజయ్, మాచర్ల ఎల్లయ్య, చింత రవి తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

*నర్మెట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

పౌష్టికాహారం తోనే పిల్లలలో ఎదుగుదలతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునితాదేవి అన్నారు. పోషణ పక్వాడాలో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతి సూర్య, ద్వితీయ బహుమతి మహేష్, తృతీయ బహుమతి అంకిత లకు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వేణు, ఉపాధ్యాయులు పద్మ, శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ రజిత కుమారి, సృజన, శోభాదేవి, స్వరూపరాణి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం ప్రారంభం

## - పిల్లలకు టీకా తప్పనిసరిగా ఇప్పించాలి

## - డీఎం అండ్ హెచ్ఓ డా.కె.మల్లికార్జున్‌రావు

*జనగామ టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

పిల్లలకు టీకా వేయడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని, తప్పకుండా చిన్నారులకు టీకాలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. మల్లికార్జున్‌రావు తెలిపారు. సోమవారం జిల్లాలోని ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జనగామ యుపీహెచ్‌సీలో ఏర్పాటుచేయగా ఆ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.మల్లికార్జున్‌రావు హాజరై ప్రారంభించారు.



ఈసందర్భంగా డీఎం అండ్ హెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 21(సోమవారం) నుంచి ఈనెల 28వ తేదీవరకు ప్రత్యేక టీకాల కార్యక్రమము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో సబ్ సెంటర్‌లలో నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు టీకాలు వేయించని పిల్లలకు, కొన్ని టీకాలు వేయించి మధ్యలో వదిలి వెళ్ళిన పిల్లలకు ఈ కార్యక్రమంలో వేయించాలని కోరారు. టీకాల వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల వేయించని పిల్లలందరికీ టీకాలు ఇప్పించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా మురికి వాడలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, సంచార జాతులు, కోళ్ళ ఫారంలు, రైస్ మిల్స్, జిన్నింగ్ మిల్స్ మొదలగు అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాలలో నివసించే వారు, టీకాలు ఇప్పించని పిల్లలను సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రము లేదా ఉపఆరోగ్య కేంద్రములకు తీసుకెళ్ళి టీకాలు ఇప్పించవలేనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమములో జనగామ యుపీహెచ్‌సీ వైద్యాధికారి డా.శ్రీతేజ, డా.మౌనిక ప్రియదర్శిని, సీహెచ్ఓ జయపాల్ రెడ్డి, యుపీహెచ్‌సీ సూపర్వైజర్‌లు ఉపేంద్ర, రమేష్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# కెసిఆర్, ఎర్రబెల్లిపై అభిమానంతో అరుణాచల శివయ్య మొక్కులు

*పాలకుర్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం మల్లంపల్లికి చెందిన ఓ బారాస కార్యకర్త వినూత్నంగా మొక్కులు చెల్లించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి దయాకర్ రావుపై అభిమానంతో మరోసారి వారు పదవులు చేపట్టాలని కోరుతూ తమిళనాడు రాష్ట్రం అరుణాచలంలోని తిరుమన్నవలి కొండచుట్టూ వారి ప్లెక్సీతో గిరిప్రదక్షిణ చేపట్టారు. వారిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అందుకే అరుణాచలం శివయ్యకు మొక్కులు చెల్లించానని స్థానిక మీడియాకు తెలిపారు. తన వినూత్న ప్రదర్శన ఫలితం దక్కుతుందన్నారు.



# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, ముఖ్యంగా రైతులు, యువకులు, పెద్ద ఎత్తున తరలించడానికి అన్ని గ్రామాల్లో మండలాల్లో పట్టణంలోని అన్ని వార్డులలో కూడా సన్నాహక సమావేశాలు పూర్తి దశకు వచ్చాయని గ్రామగ్రామాలలో ఉత్సాహంగా నాయకత్వం



కదులుతుందని రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, కాంగ్రెస్ పాలన రేవంత్‌రెడ్డి పాలన వచ్చిన తర్వాత వ్యవసాయరంగం చికితి పోయిందని, రైతులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, రైతులకు ఆర్థికంగా చేయూతలేదన్నారు. పంటలకు నష్టం జరిగితే ఎవరు ముఖం కూడా చూపెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. 2వ పంటకు సరిపడా నీళ్లు ఇవ్వక పంట చేతికి రాకముందే పశువులను మేపే పరిస్థితి, కరెంటు కూడా సరిపడా ఇవ్వక, కరెంటు మోటర్లతోనే జీవిస్తున్నారన్నారు. వ్యవసాయం అంటేనే కేసిఆర్ రైతుకు అన్ని విధాలుగా ఆదుకున్న నాయకుడు కేసిఆర్ వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించిన ఘనత కేసిఆర్‌కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 15 మరియు 3వ వార్డుల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, జిల్లా నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, ప్రముఖ వైద్యులు లెక్కల విద్యాసాగర్‌లు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటి వరకు కూడా ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అన్ని వర్గాల ప్రజలను రైతులను, మహిళలను,



యువకులను, ఉద్యోగస్తులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో భవిష్యత్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా కోరారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటికీ వరకు ఎలాంటి నిధులు తీసుకురాకపోవడం దురదృష్టకర మన్నారు. ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 15 మరియు 3 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సబను వియజయవంతం చేయాల్సి ఒదిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ నాయకులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు బండి ప్రవీణ్, మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, వార్డుల అధ్యక్షులు 15వ వార్డు శివరాత్రి స్వామి, 3వ వార్డు బీరం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చెన్నారావుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త


ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.జ్యోతి అన్నారు. అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ కళాశాలలో స్క్రీనింగ్ ఆఫ్ ది స్కూల్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చేరుకున్నారు. పాఠశాలలోనే బోటని, జువాలజీ, మ్యాథమెటిక్స్ ఫిజిక్స్ లాంగ్వేజ్, బ్యూటి అండ్ వెల్‌నెస్ ల్యాబ్, లైబ్రరిలను సందర్శించి వాటి నిర్వాహణ ఉపయోగాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ, పట్టుదలను అలవర్చుకోవాలన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసేకంటే ప్రభుత్వం అందించే ఉచిత విద్యను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఎంతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నందున



విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జల్లి పాఠశాల హెచ్ఎం సిహెచ్ ఈర్య, ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్యామ్‌సుందర్, శ్వేతశ్రీ, మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు రాజు, సుధాకర్, అర్జున్, రవి, రవిప్రసాద్, రాము, సూరిబాబు, రాజేంద్రప్రసాద్, అమీన్, షరీఫ్, అమీనా తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కంప్యూటర్ విద్య తరగతులు ప్రారంభం

నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



నర్సంపేట మండలంలోని ఎంపీపీ ఎస్ గురిజాల పాఠశాలలో ఏఐ ఆధారిత డిజిటల్ కంప్యూటర్ విద్య తరగతులను నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ఆశయంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు ఏఐ ఆధారిత డిజిటల్ సాంకేతిక విద్యను అందించి వారిలో అభ్యసనా సమర్థ్యాలను అభివృద్ధి పరచాలని అన్నారు. భాషా గణిత శాస్త్రాల బోధనను సలభతరం చేసి చిన్నారి విద్యార్థిని విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకై కృషి చేయడం కోసం ఏఐ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిహెచ్ఎస్ గురిజాల ప్రధానోపాధ్యాయు రాలు పి అర్పిత, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు పీ పార్థసారథి, గ్రామ విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు జి.సాంబయ్య, పేరెంట్స్ ఉపాధ్యాయులు ఏ చంద్రమౌళి, రమా, ఏ లక్‌పతి, సిహెచ్ కల్పన, శ్రీజ, ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డిజిటల్ లిటరసి ప్రారంభం

నల్లబెల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు డిజిటల్ అక్షరాస్యత, కృత్తిమ మేదస్సు పాఠశాలలను పరిచయం అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని నారక్కపేట ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం అధ్యక్షతన ఎంపిడివో నర్సింహమూర్తి, మండల విద్యాధికారి అనురాధ సోమవారం డిజిటల్ లిటరసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే డిజిటల్ లిటరసిపై అవగాహన పెంచుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థుల కొరకు ఆటవస్తువులు, ఫర్నిచర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి అక్షరాస్యత కృత్తిమ మేదస్సు పాఠ్యంశాలపై అవగాహన కల్పించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఏఏపీసీ చైర్మన్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రజతోత్సవ సభకు రజకుల మద్దతు



నల్లబెల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

తెలంగాణ రజక సంఘాల సమితి ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు రాపాల లక్ష్మినారాయణ అధ్యక్షతన రజక సంఘాల మద్దతు గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రజకులను గుర్తించిన ఏకైక పార్టీ, ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఆ పార్టీకి ఎల్లవేళలా రజక సంఘాలు మద్దతునిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, బిజెనెస్ జిల్లా కన్వీనర్ నమిండ్ల నర్సింహ, రజక యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడిరాజు యాకయ్య, డివిజన్ కార్యదర్శి వైనాల వీరస్వామి, స్థానిక నాయకులు శంకరయ్య, జంపయ్య, సారమల్లు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి




నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని వర్ఫ్ బోర్డు సవరణను ఉపసంహరించుకోవాలనిల సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్రమోడి ప్రజా సమస్యలను విస్మరించి ప్రజల్ని పక్కదారి పట్టించే మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా ప్రజల మనోభావాలను పక్కదారి పట్టించి పరిపాలన సాగించాలని చూస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కావలని ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొంపల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్, వ గడ్డం యాకయ్య, ఇల్లందుల సాంబయ్య, గడ్డం నాగరాజు, శైలజ, మంజుల, శ్రీకళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఆదరణను చేసి ఓర్వకనే అసత్యపు విమర్శలు

నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చి ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆదరణను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ ఆరోపించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఈ నెల 27వ తేదిన జరుపుకోబోయే సన్నాహక సమావేశం సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారనడం తెలివి తక్కువ తనానికి నిదర్శనమన్నారు. ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. కేసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుతింది తప్పా ఒరుగబటెట్టిందేమి లేదన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, దళితులకు మూడు ఎకరాల భూమి పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా అతస్యపు మాటలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో పయనించాలని

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...బాలికల ఆశ్రమ పాఠశాలలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.

చిట్యాల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగానికి దిక్సూచిగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం విద్యార్థులంతా కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళాశాల ఆవరణలో ఏర్పాటుచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంత రం కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడినట్లు చెప్పారు. అణగారిన వర్గాల జాతి నుండి ఉద్భవించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారం నేడు ప్రజాస్వామ్యం కొనసాగుతుందని పేర్కొ న్నారు. నేడు గురుకుల పాఠశాలల నిర్వహణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన విద్యార్థులకు అందుతున్న విద్యా ఫలాలు అంబేద్కర్ వల్లనేనని గుర్తు చేశారు. కొంతమంది భారత రాజ్యాంగాన్ని చిన్న చూపు చూపిస్తూ మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయ పాటలు పయనించాలని పిలుపునిచ్చారు. దళిత, గిరిజన, బీసీ మైనార్టీ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం వాస్మోటిక్ చార్జీలను పెంచి కార్పొరేట్ స్థాయిలో నేడు విద్యను అందిస్తుందనీ చెప్పారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంద ని చెప్పారు. నాణ్యమైన భోజనంతోపాటు కార్పొరేట్ స్థాయి విద్యను గురుకుల పాఠశాలలో అందించడం జరుగుతుంది



పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యలను అభ్యసించాలని కోరారు. అనంతరం విగ్రహ దాత రిటైర్డ్ డి డబ్ల్యూ ఓ చెన్నయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి నిత్యం అందుబాటులో ఉంటూ పాఠశాల, కళాశాలలో వంద శాతం రిజల్ట్ ని తీసుకువస్తూ, ఒక కుటుంబ పెద్దగా పనిచేస్తున్నట్లు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించారు. సమావేశ ంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సంగి రవి, ఏ వై ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లయ్య, మండల అధ్యక్షుడు జన్నీ యుగేందర్, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## గోర్లవీడు లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గొర్లవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19992000 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అప్పటి రోజుల్లాగా క్లాసులో కూర్చుని అటెండెన్స్ తీసుకొని పది నిమిషాలు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు తర్వాత స్వర్గస్తులైన ఉపాధ్యాయులు మరియు తోటి మిత్రుల కోసం రెండు నిముషాలు మోనం పాటించారు. సమ్మేళన కార్యక్రమం తో పాతిక సంవత్సరాల అనంతరం ఒక్కటయ్యారు. అప్పట్లో విద్యను భోదించిన గురువులు, సేవలందించిన సిబ్బంది మరియు వివిధ రంగాల్లో స్థిరపడ్డ విద్యార్థులు ఒకచోటుకు చేరుకున్నారు. ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయంగా పలకరించుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన అనుభవాలను తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వానికి లోనయ్యారు. అనంతరం విద్యార్థులకు పలువురు ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం చేసారు. యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు.. ఉపాధ్యాయులు పట్టాభి సార్, రమేష్ సార్, దామోదర్ సార్ బలరాం సార్, విద్ మోళి సార్, అక్బర్ సార్, మల్లయ్య సార్, విజయ మేడం, వనజ మేడం గార్లకు శాలువా, పూలమాల మరియు పాదాభి వందనాలతో ఘనంగా సత్కరించారు..ఇట్టి కార్యక్రమం లో అప్పుడు చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రజితోత్సవ సభ కు భారీగా తరలి రావాలి

## ..మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి.

చిట్యాల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమి తి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో ఈనెల 27 నిర్వహించబోయే రజితోత్సవ సభ కు మండలం నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని దూతుపల్లి, లక్షీ మ్మపురం తండా, ఒడితల, పాసిగడ్డ తండా, గోపాలపురం గ్రామాలలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశాలు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ అధ్యక్షత న ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల సాకుతో ఉచిత హామీలు ఇచ్చి అధికారం దక్కగానే ప్రజలను వమ్ము చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రానున్న ప్రభుత్వం



భారత రాష్ట్ర సమితి అని దృశ్యం చెప్పారు. ప్రతి గ్రామం నుండి బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు

# నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలి

గణపురం ఏప్రిల్ 21 ప్రభాత వార్త

మండలంలోని చెల్పూర్ శివారులో ఉన్న రామ సముద్రం చెరువు శిఖం భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలని ఆ భూములను నిరుపేద కుటుంబాలకు కేటాయించాలని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి ప్రజావాణిలో చెల్పూర్ మాల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడంతో పాటు గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి మండల ప్రజావాణిలో వినతిని అందజేశారు. చెరువును ఆనుకొని ఉన్న భూమిని ప్రభుత్వం క్రీడాప్రాంగణానికి కెటాయించిందని ఎలాంటి అనుమతి లేకున్నా కొందరు వ్యక్తులు ప్లాట్లుగా చేసి కబ్జా చేస్తున్నారనిచెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్ లో సుమారు ఎకరం భూమిలో కొంతమంది రాజకీయ నాయకులు మాజీ, తాజా ప్రజా ప్రతినిధుల అండదండలతో ప్లాట్లుగా చేసి ఎలాంటి అనుమతులు లేకున్నా ఇండ్లు నిర్మించడమే కాకుండా కాకుండా ప్లాట్లను విక్రయించడం జరుగుతుందన్నారుగతంలో మాధవరావుపల్లి ప్రక్కన ఆనుకొని ఉన్న భూమిలో తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్న భూమిలో నిరుపేద కుటుంబాలు సుమారు 140 గుడిసెలు వేసుకోవడం జరిగిందని అట్టి గుడిసెలను రెవన్యూ అధికారులు గ్రామపంచాయితి అక్రమంగా పర్మీషన్స్ లేకుండా వేయడం సరికాదని గుడిసెలను తొలగించడం జరిగిందని ప్రస్తుతం కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వినతిలో విజ్ఞప్తి చేశారు

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

గణపురం ఏప్రిల్ 21 ప్రభాత వార్త

ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయలని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేశ్ భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీపి రావు సినియర్ నాయకులు ఆశోక్ లు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల ఆమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ బిఆర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27 న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ కు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా అన్నారు.




# పెన్షనర్ల ధర్నాను జయప్రదం చేయాలి.

## పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమోళి

గణపురం ఏప్రిల్ 21 ప్రభాత వార్త

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో చేపట్టే పెన్షనర్స్ ధర్నాను జయప్రదం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమోళి పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమోళి మాట్లాడుతూ నాలుగు విడుతలుగా బకాయి ఉన్న కరువు భత్యం వాయిదాలను వెంటనే చెల్లించాలని, వేతన సవరణ (పీఆర్సీ) మానిటరీ బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలని, బిస్వాల్ కమిషన్ సిఫార్సు మేరకు



20 సంవత్సరాల సర్వసుకు పూర్తి పెన్షన్ చెల్లించాలని, 4 మార్చి 2024 నుండి రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు వెంటనే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఇందిరాపార్క్ లో జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్ రావు, కృష్ణమూర్తి, బోనాల శంకర్, రామారావు, భద్రయ్య, తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# వక్ఫ్ చట్టాలను రద్దు చేయాలి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాలను వెంటనే రద్దుచేయాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, ఆయా సంఘాల బాధ్యులు, ముస్లిం మతపెద్దలు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు చట్టాన్ని నిరసిస్తూ సోమవారం అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేశాన్ని విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనాది కాలంగా కలిసిమెలసి జీవిస్తున్న ఈ దేశంలో ప్రాంతాల పేరుతో, మతాల పేరుతో విభజించి పాలించడం నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. దేశ ప్రజలందరు మతాల పేరిట, సోదర భావంతో ఉండాలని, దేశ ప్రజలందరు ఒక్కటే అని చాటి చెప్పేందుకు రాహుల్‌గాంధీ దేశ్ బచావో మోడీ హటావో పేరుతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. దేశ ప్రజల ఐక్యత కోసం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం చెద్దామని పిలుపునిచ్చారు. సమస్త ముస్లిం ప్రజలందరు ఐక్యమత్యంతో ఈ పోరాటంలో ముందుకు సాగాలని మీ వెంట కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, విజయసారథిరెడ్డి, సాదుల శ్రీనివాస్, డోలి సత్యనారాయణ, ఇక్బాల్, ఎం.డి అరుణ్, ఎం.డి ఫరీద్, సలీం, కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్షం నాయకులు, ముస్లింలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలి

-కిసాన్ పరివార్ సీఈవో వివేక్

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్21,ప్రభాతవార్త:



జిల్లాలోని మెడికల్ కాలేజి విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలోని మెడికల్ కాలేజిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యకళాశాలలో ఇంత వరకు విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు లేవని, క్లాసులు వినడానికి తరగతిగదులు లేవని, సరైన లెక్చరర్స్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వైద్య విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల నిరసన సెగలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమానాయక్, విష్ణునాయక్, శాంతికుమార్, సాయికుమార్, సూర్యప్రకాష్, శివవర్మనాయక్, దీపక్, వినయ్, తరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

గార్ల, ఏప్రిల్21 ప్రభాతవార్త:

సీతారామ ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదన నమూన డిపిఆర్‌ను మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు తాగు, సాగుకు చుక్క నీరు ఇవ్వకుండా ఖమ్మం, పాలేరు, వైరా, కల్లూరు, సత్తుపల్లి మండలాలకు రెండు పంటలకు నీరుఅందించాలనే లక్ష్యంగా తరలించ కపోవడం ఇక్కడి నియోజక వర్గాల ప్రజలు, రైతులను తీవ్రంగా మోసం చేయడమేన్నారు. ఈకుట్రపూరిత చర్యలకు మంత్రులు, ఎమ్మెల్యేలు పెదవివిప్పక పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామప్రాజెక్టు అలైన్మెంట్‌లో జరిగిన మార్పులు, స్థానిక నియోజకవర్గాల ప్రజలకు, రైతులకు చుక్క నీరందించక పోవడానికి జరిగిన అన్యాయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో పార్టినాయకులు, రైతులు జాస్తి సత్యనారాయణ, జాస్తి సాగర్‌బాబు, సలీం, యాకూబ్, ఎం. మానియా, సిహెచ్ గణేష్, తదితరులున్నారు.

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

కురవి,ఏప్రిల్21,ప్రభాతవార్త:



రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కందికొండ గ్రామంలో స్వర్ణభారతి ఐకేపి సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతుధర అందించడంతో పాటు మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులకు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500బోనస్ అందజేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మరిపెడ,ఏప్రిల్21,ప్రభాతవార్త:



తెలంగాణలో రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతురామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గిరిపురం రైతువేదికలో నూతనంగా ఎన్నికైన ఆత్మకమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి సేవ చేసినప్పుడే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. రైతల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, నూకల అభినవరెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, ఐలమల్లు, తాజుద్దీన్, అప్జల్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాభవాని జాతర

మరిపెడ,ఏప్రిల్21,ప్రభాతవార్త:

భక్తుల కొర్కెలు తీర్చే మహిమ గల తల్లి గంగాభవాని అని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తానంచెర్ల పాలేరు నది ఒడ్డున వెలసిన గంగాభవాని జాతరలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ శంకర్‌నాయక్‌లతో కలిసి పాల్గొని మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో తండాలు, గ్రామాలు సుభిక్షంగా ఉంటున్నాయన్నారు. ప్రతియేటా గంగాభవాని జాతర సందర్భంగా సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, తాజుద్దీన్, ఐలమల్లు, రవినాయక్, పురుషోత్తంరెడ్డి, నరేష్‌రెడ్డి, మచ్చ వెంకటనర్సయ్య, శ్రీకాంత్‌రెడ్డి, అంబరీష, అప్జల్, శ్రీపాల్‌రెడ్డి, అజీజ్‌పాషా, వీరభద్రం, ఉపేందర్, బుచ్చిబాబు, భరత్, దశరథం, ఉపేందర్, వెంకటరెడ్డి, లక్ష్మి నారాయణ, నర్సింహారెడ్డి, నవీన్, విజయ్, సర్వర్, రవినాయక్, సురేష్, పాపానాయక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం

మరిపెడ,ఏప్రిల్21,ప్రభాతవార్త:



సమతుల్య ఆహారంతోనే మహిళలకు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. సోమవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సి కమ్యూనిటి హాలులో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసన, గర్భిణీలకు శ్రీమంతాలు, గ్రాడ్యుయేషన్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలు పోషక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పోషకాహార లోపం వల్ల అనేక అనర్థాలు వస్తాయన్నారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడమే పోషణ పక్వాడ్ లక్ష్యం అన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు, పాలు, గ్రుడ్లు, పండ్లు, మునగాకు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, చిన్నారులు, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

## మూతపడ్డ పాఠశాలను ప్రారంభించిన ఎంఈవో

బయ్యారం,ఏప్రిల్21,ప్రభాతవార్త:

బయ్యారం మండలం కొత్తూరు హెచ్.సి, కొత్త ఇర్సులాపురం గ్రామంలో గత ఏడు సంతవ్సరాల నుండి పిల్లలు లేక మూతపడ్డ పాఠశాలను సోమవారం బయ్యారం ఎంఈవో దేవేంద్రచారి ప్రారంభించారు. నూతనంగా 23మంది విద్యార్థులకు పాఠశాల పునప్రారంభమైంది. ప్రభుత్వ అధ్యాపకులు బానోత్ రాజు, బేబి దంపతులు తమ సోషల్ సర్వీస్‌లో భాగంగా మం డల ఎంఈవోను కోఆర్డినేషన్ చేసుకొని గ్రామాలలో పిల్లలకు ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరిస్తూ రెండు వారాల పాటు డోర్ టు డోర్ ప్రచారం చేసి విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రునాయక్, ఇర్సులాపురం హెచ్.ఎం శోభన్, రాజు, రామకృష్ణ, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, బేబి, గ్రామపెద్దలు ఐలన్న, వీరన్న, కృష్ణ, నరేష్, లింగన్న, లివిన్, విజయ, అరుణ, మైబుబ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయి

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసానికి దృఢత్వానికి తోడ్పడుతాయని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి గారు అన్నారు.తొర్రూరు ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహించబడిన కీ.శే అనుమాండ్ల మాధవరెడ్డి జ్ఞాపకార్థం,అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆర్థిక సౌజన్యంతో నిర్వహించబడిన ఆమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొదిస్తాయని శారీరక మనో వికాసాన్ని కలిగిస్తాయని అందుకే విద్యార్థులందరూ క్రీడల పైన దృష్టి పెట్టాలని అన్నారు.నేడు సెల్‌ఫోన్ ప్రభావం వల్ల మైదాన క్రీడలు కనుమరుగు అవుతున్నాయని వాటి నుండి దూరంగా ఉండేందుకు నేడు క్రీడల్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ అధ్యక్షతన గెలుపొందిన క్రీడాకారులకు తిరుపతి రెడ్డి బహుమతి ప్రధానోత్సవం చేశారు.ప్రథమ బహుమతిని రఘునాథపల్లి, ద్వితీయ బహుమతిని మేడారం తృతీయ బహుమతిని కొత్తగూడ,చతుర్ద బహుమతిని తాడ్వాయి క్రీడాకారులు గెలుచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సూరం ఉపేందర్‌రెడ్డి, కొండం జనార్దన్ తొర్రూరు మండల ఎంఈఓ బచ్చు జెల్ల లక్ష్మీనారాయణ వాలీబాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్యాల ఆదిరెడ్డి,నెల్లె శ్రీధర్ ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ తొర్రూరు ప్రతినిధులు దేవులపల్లి వంకర్ కారంపూడి సురేష్,రామచేంద్రం,నవీన్ సతీష్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జిల్లా కార్యదర్శిగా మేరుగు మల్లేశం గౌడ్

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:



మహబూబాబాద్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కార్యదర్శిగా తొర్రూరు మండలం గుర్తూరు గ్రామానికి చెందిన మేరుగు మల్లేశం గౌడ్ ను నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు నియామాక పత్రం మల్లేశం గౌడ్ ఇచ్చినట్టు తెలిపారు.మల్లేశం గౌడ్ గత కొన్నేళ్లుగా దౌ కులానికి చేస్తున్న సేవలను గుర్తించి కార్యదర్శిగా నియమింనట్లుగా రమేష్ గౌడ్ తెలిపారు.ఈ నియాయకం ప్రకారం రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నట్లు రమేష్ గౌడ్ వివరించారు.తనను కార్యదర్శిగా నియమించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్‌కు,తన ఎన్నికకు సహకరించిన మోకు దెబ్బ గౌరవ అధ్యక్షులు పొలీ సారయ్య గౌడ్ కు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్‌కు మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి**

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త

మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రబుత్వమని,ఆడబిడ్డల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లుచ,స్వయం సహాయక సంఘాలకు రుణాలు,సన్నబియ్యం,వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే ముందుండి కాంగ్రెస్ ప్రతినిధులను గెలిపించాలని కోరారు.మహిళలు రాజకీయాల్లో రాణించాలని, మహిళలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి,మహిళ గ్రామ,పట్టణ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## అమెరికా ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:



భారత్,అమెరికా స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయ రంగానికి,పాడి పరిశ్రమ,మత్స్య రంగానికి నష్టం చేసే ఒప్పందాలురద్దు చేసుకొని కాపాడాలని అని కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు ముంజంపల్లి వీరన్న,ఎండి యాకుబ్,ఊడుగుల లింగయ్య అలకుంట్ల సాయిలు అన్నారు.సోమవారం తొర్రూరు మండల కేంద్రం గాంధీ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత్ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.అమెరికాతో భారతదేశ ఒప్పందాలకు దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్య వాద బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పి మోడీ దేశద్రోహానికి పాల్పడుతున్నాడని వారు ఆరోపించారు.ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భారత వ్యవసాయ రంగం ముఖ్యంగా ఆహార ఉత్పత్తులు పాలు చేపలు తదితర వృత్తుల్లో కొట్లాదిమంది జీవిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటే ఒక కలం పోటుతో వారి బతుకుల్లో నిప్పులు పోస్తున్న మోడీ కుహనా దేశభక్తిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు.అమెరికా ఉపాధ్యక్షుడితో చేయబోతున్న ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని,రైతులు,చిన్న వృత్తుల కార్మికులు,అన్ని రంగాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జమ్ముల శ్రీను,ఏకాంతం ,వల్లపు సాయిలు,గద్దల వెంకటయ్య,యాకయ్య,యాకుబ్, సంపత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అభినందన సభ

చిన్నగూడూరు,ఏప్రిల్21,ప్రభాతవార్త



మండలంలోని గుండంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న ఎం.డి ఖదిరుద్దిన్ పదవీ విరమణ అభినందన సభను సోమవారం పాటశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి హాజరై మాట్లాడుతూ ఎస్‌జీటీగా 34సంవత్సరాలు విధులు నిర్వహించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఖదిరుద్దిన్ సేవలు మరువలేనివన్నారు. ఇక ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడు వెంకట రామనర్సయ్య, రహమాన్, ఎల్లారెడ్డి, రమేష్, సురేష్, వీరేందర్, హేమ, రాంబాబు, స్టాలిన్, శ్రీను, రంగన్న, గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నీటి కొరత లేకుండా పరిష్కరించాం

**-ఎంపిడిఓ బాలరాజు**

నెల్లికుదురు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామం లోని ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు పడ్తున్నట్లుగా గ్రామంలోని ప్రజలు సోమవారం ధర్నా నిర్వహించి నట్లుగా తమ దృష్టికి రావడంతో తక్షణమే స్పందించి నీటి కొరతలేకుండా చర్యలు తీసుకుని పరిష్కరించినట్లు స్థానిక ఎంపిడిఓ బాలరాజు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....గ్రామం ఉన్న మంచినీటి సమస్యను గుర్తించిన తాము సిబ్బంది సహకారంతో విద్యుత్ మోటర్లకు మరమత్తులు నిర్వహించి సమస్య ఉన్న ప్రదేశానికి మంచి నీటిని అందించడంతో సమస్యను తీర్చినామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విరాళం

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్21,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలోని కంబాల పల్లి ప్రాథమిక పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు రామన హాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో పాఠశాల పూర్వ విద్యార్థి శేరి వీరయ్య పాఠశాల అభివృద్ధి కొరకు రూ.20వేలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మీ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పాఠశాలకు విరాళం అందజేసిన వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాఠశాల ఉపాధ్యాయులు ఆవునూరి రవవి, రాధిక, సువర్ణ, కవిత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై అడ్డుగా పడిపోయిన చెట్టును తొలగించిన ఎస్సై

గార్ల, ఏప్రిల్21 ప్రభాతవార్త:

ఆదివారం రాత్రి విపరీతంగా వీచిన ఈదురు గాలిదుమారానికి రోడ్డుపై విరిగిపడిపోయిన చెట్టును ఎస్సై షేకన రియాజ్‌పాష పోలీస్‌సిబ్బంది సహాయంతో తొలగించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరీతంగా వీచిన ఈదురు గాలీదుమారానికి గార్ల నుండి డోర్నకల్ వెళ్ళే రహదారిపై చెట్టు విరిగిపడి పోవడంతో సమాచారం అందుకొని రాత్రికి రాత్రే పోలీస్‌సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని విరిగిపడిపోయిన చెట్టుకొమ్మలను తొలగించి రహదారిపై వాహనదారులకు రాకపోకలు సాగించుటకు వీలుకల్పించారు. రోడ్డుపై పడిపోయిన చెట్టు కొమ్మలను హుటాహుటీన తొలగించి ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగు చర్యలు చేపట్టినందుకు వాహనదారులు ఎస్సై, పోలీస్‌సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వానికి ఆకర్శితులై మండలం లోని వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దేశగాని బిక్షపతి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్,కె.కొండల్ రెడ్డి,ఎండి యూసుఫ్,దీకొండ విష్ణు వర్ధన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్‌లో చేరిన వారికి ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అడ్రస్ లేకుండా చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఆకర్శితులై బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు యాకన్న,మాజీ వార్డు సభ్యులు బందు వెంకన్న,నాయకులు మాలోత్ యాకూబ్,దీకొండ సుధాకర్ జాటోత్ రాంలాల్,వడ్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ సబ్‌స్టేషన్ నిర్మించి ఏడేళ్లు! ప్రారంభించరు...సప్లయ్ ఇవ్వరు! దామరవంచలో నెలకొన్న వైనం

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

ఒక లక్ష్యంతో ఏర్పాటు చేసి యేళ్ల తరబడిగా దానిని ఉపయోగంలోకి తేకుండా విద్యుత్‌శాఖ వారు మీనమేషాలు లెక్కిస్తున్న వైనం మండలంలోని దామరవంచ గిరిజన గ్రామంలో నెలకొని ఉంది. ఆ గ్రామంతో పరిసరాల్లోని మరి కొన్ని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు ఏడేళ్ల క్రితం నిర్మించిన సబ్‌స్టేషన్ ఇప్పటి వరకు ఎలాంటి ఉపయోగం లేకుండా అలంకార ప్రాయంగా ఉంటున్నది. కేవలం ఆపరేటర్లు లేరన్న సాకుతో పెద్ద మొత్తంలో ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ సేవలను వినియోగంలోకి తేకుండా సంవత్సరాలు గడుపుతున్నారు. సబ్‌స్టేషన్ నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన అత్యంత విలువగల పిటిఆర్‌లు, విసిబిలు తుప్పుపట్టి పోయే పరిస్థితి నెలకొంటున్నదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం సబ్‌స్టేషన్ ప్రాంగణాన్ని స్థానికులు తమ అవసరాలకు వినియోగిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. రెండు మాసాల క్రితం ఈ సబ్‌స్టేషన్‌న్ ప్రారంభించే దిశగా ప్రయత్నాలు జరిగినప్పటికీ ఈ ప్రక్రియ ముందుకు సాగనట్లు తెలిసింది. గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ అవసరాలను గుర్తించి ఏడేళ్ల క్రితం స్థానికుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం దాని ఏర్పాటుకు మంజూరు ఇచ్చింది. ఇందుకొరకు స్థానికులు ఎకరం స్థలాన్ని కూడా స్వచ్ఛందంగా సమకూర్చారు. ఆ తర్వాత సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి కాగా దానిని ఉపయోగంలోకి తేవడంలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. స్థల విరాళానికి సంభంధించి గ్రామంలో ఒకరిని ఆపరేటర్‌గా నియమించినప్పటికీ అతనితో అక్కడ కాకుండా వేరే సబ్‌స్టేషన్‌లో పని చేయిస్తున్నట్లు సమాచారం. దామరవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా చుట్టు పక్కల గ్రామాలకు విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్‌లైన్లు కూడా ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచారు. కాని సబ్‌స్టేషన్ సేవలను వినియోగంలోకి తేవడంలోనే ఆలస్యం చేస్తున్నారు. ఆపరేటర్ల కొరత కారణంగా సబ్‌స్టేషన్ నిర్వహణను ప్రారంభించలేకపోతున్నట్లు స్థానిక విద్యుత్ అధికారులు చెపుతుండగా రెండు మాసాల క్రతం ఈ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు కొంత హడావిడి చేసినట్లు తెలస్తున్నది. కాని ఎందుకో మళ్లీ ఆ ప్రక్రియకు బ్రేక్ పడినట్టు తెలిసింది. దామరవంచ సబ్‌స్టేషన్ నిర్మించిన కొంతకాలం తర్వాత నిర్మించిన భూపతిపేట సబ్‌స్టేషన్‌ను మూడేళ్ల క్రితమే ప్రారంభించి దాని ద్వారా సరఫరా అందిస్తున్నారని, దామరవంచ సబ్‌స్టేషన్‌ను మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఏళ్ల తరబడిగా నిరుపయోగంగా ఉంటున్న దామరవంచ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వెంటనే ఉపయోగంలోకి తెచ్చే దిశగా ఆ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






## రైతు సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

*గంగారం ఏప్రిల్ 21ప్రభాతవా*

రైతుల సమస్యల పరిష్కరం కోసం భూ భారతి పోర్టల్ ఉపయోగపడుతుందని గంగారం రైతువేదికలో సోమవారం భూ భారతి చట్టం పైన రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ పాల్గోని ఈ సందర్భంగా మాట్లాడుతు రైతులకు వారసత్వంగా వచ్చిన భూములను తల్లిదండ్రుల అనుమతితో హక్కు



పొందవచ్చునని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వో అర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కరం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగపడుతుందని గతంలో చిన్న చిన్న భూ విషయాలు సమస్యల పరిష్కరం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడెవన్నారు ఇప్పుడు సామాన్య ప్రజలకు రైతులకు అందుబాటులో భూ సమస్యల పరిష్కరం కోసం సంబంధిత అధికారులకు సూచించారు రైతులు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరకాస్తుకు సమాధానం పరిష్కరం చూపే విదంగా ఈ కొత్త చట్టం ఉందన్నారు సమస్యలపై పరిష్కరం కోసమే భూ భారతి పోర్టుల్ ను తీసుకొచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తహశీల్దార్,ఎంపిడిఓ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అయోధ్యాపురం స్కూల్‌లో హర్యానా ఉత్సవాలు

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న 'ఏక్ భారత్-శ్రేష్ట భారత్' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అయోధ్యాపురం



ఉన్నత పాఠశాలలో హర్యానా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలువురు హర్యానా సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేసారు. ఆ రాష్ట్ర వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మీఓ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరు జాతీయ సమైక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను, భాషలను, ఆహారాన్ని గౌరవించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రమాదేవి, జ్యోతిరాణి, కళ్యాణి, రాణి, షాహిద్‌అలీ, జగదీశ్వర్, చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, లక్షపతి, వెంకటయ్య, పవన్, నవీన్ పాల్గొన్నారు.

## గూడూరు తహసిల్దార్ బదిలీ

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

గూడూరులో తహసిల్దార్‌గా గత ఏడాదికాలంగా విధులు నిర్వహిస్తున్న ఎస్ స్వేత బదిలీపై వెళ్లిపోయారు. గత పార్లమెంటు ఎన్నికల ముందు జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడ విధుల్లో చేరిన స్వేత ఈనెల 20న జిల్లా కలెక్టర్ చేపట్టిన బదిలీల ప్రక్రియలో కురవి తహసిల్దార్‌గా బదిలీపై వెళ్లారు. కాగా ఆమె స్థానంలో దంతాలపల్లి తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కె చంద్రరాజేశ్వర్‌రావును గూడూరు తహసిల్దార్‌గా బదిలీ చేసారు. ఇదిలా ఉండగా గూడూరులో గిర్దావర్‌గా విధులు నిర్వహిస్తున్న జి మల్లయ్య కూడా బదిలీ అయ్యారు. రెండు రోజుల క్రితమే ఈ బదిలీ ఉత్తర్వులు వెలువడగా ఆయనను మరిపెడ ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఆయన స్థానంలో జిల్లా కలెక్టరేట్‌లో ఎస్ఎగా విధులు నిర్వహిస్తున్న ఎ భరత్‌కుమార్ భాధ్యతలు చేపట్టనున్నారు. కాగా బదిలీ ఉత్తర్వులు అందుకున్న తహసిల్దార్ స్వేత సోమవారమే గూడూరు నుండి రిలీవై వెళ్లినట్లు తెలిసింది.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

మండలంలోని బిజెపి శ్రేణులు త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కౌన్సిల్



సభ్యుడు పొదిల నర్సింహారెడ్డి కోరారు. గూడూరులో సోమవారం నిర్వహించిన బిజెపి మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కమిటీ నియామకాలు పూర్తి చేసుకొని బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నతో పాటు రాంబాబు, విజయశ్రీ, శ్రీశైలం, నాగేశ్వర్‌రావు, నాగరాజు, రవి, సంపత్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారిని కలిసిన ఎల్ హెచ్ పి అధ్యక్షుడు ఇస్లావత్ భిక్షపతి

*గంగారం ఏప్రిల్ 21ప్రభాతవార్త*

గంగారం మండలంలో ఇటీవల కాలంలోఎల్ హెచ్ పి నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా గంగారాం అటవీశాఖ రేంజ్ అధికారి మంగిలాల్ నాయక్ ను,డిప్యూటీ రేంజ్ అధికారి కారునానాయక్ ను గంగారం మండల ఎల్ హెచ్ పి అధ్యక్షుడు ఇస్లావత్ భిక్షపతి వారిని మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ,కమిటి సభ్యులు,రాము,రవి,వెంక్కన్న పాల్గొన్నారు



## విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పాఠశాలల మధ్య పరస్పర సహకారాలు ఉండాలని ఎమ్మీఓ రవికుమార్ కోరారు. మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల భాగస్వామ్య కార్యక్రమం (ట్వీనింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేసారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. తీగలవేణి పాఠశాలలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను వివిధ పాఠశాలల నుండి తరలివచ్చిన విద్యార్థులకు చూపించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఫరూఖ్, బొల్లెపెల్లి, నాయకపల్లి, రాజనపల్లి, అప్పరాజుపల్లి యుపిఎస్‌లు, లక్ష్మీపురం, తీగలవేణి ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు ఆనంద్, యాకయ్య, రాంలాల్, సక్రు, షాహిన్ సుల్తానా, నమ్మాళ్వార్‌లతో పాటు హైస్కూల్ ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.



# అధికారులు అంకితభావంతో పనిచేయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మండల ప్రత్యేకాధికారులుగా ఉన్న అధికారులు అందరూ కూడా అంకితభావంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో గోపీరామ్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై 61దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ఈ నెలాఖరు వరకు అవకాశం ఉందని, ప్రజలు దీని కింద అందించే 25శాతం రాయితీని సద్వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియలో వేగం పెంచాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఈనెల 24వరకు చివరి గడువు కలదని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్‌డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ స్వరూప, డీఎఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



# నల్లబెల్లి మండలం నుండి భారీగా తరలిరావాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఈ నెల 27న వరంగల్ పట్టణంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు నల్లబెల్లి మండలం సుమారు 5వేల పైచిలుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిర్విరామ ఉద్యమాన్ని చేసి రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమపార్టీ అని ఆ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మేధావులు, తెలంగాణ వాదులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా పార్టీ నాయకులు, కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. సభకు వచ్చే జన సమూహానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం జిల్లాలోని కొడకండ్ల మండలపరిధిలో గల వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం కారణంగా ఏమైనా ధాన్యం తడిసిన ఎడల ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ధాన్యం తేమశాతాన్ని పర్యవేక్షించి, సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్‌లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో రానున్న రోజుల్లో జిల్లాకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. అదేవిధంగా ఎక్కువ రోజుల వరకు ధాన్యాన్ని కేంద్రాల్లోనే పెట్టుకోకుండా నిర్దిష్ట తేమశాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అదేవిధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ఈకేంద్రాల పర్యవేక్షణలో ఆర్డీఓ వెంకన్న, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భూమికి అన్ని హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం..

## -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## -భూములకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం భూ భారతి చట్టం

## -ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి

## -భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## -జిల్లాకేంద్రంలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నూతన భూ భారతి చట్టంతో భూముల హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతాయని, రైతుల మేలుకోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..తల్లిదండ్రుల తర్వాత భూమి ప్రజలకు మరొక తల్లి తండ్రి అని భూమికి అన్ని హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, రెవెన్యూ అధికారులు పనిచేయడం లేదని అసత్య ప్రచారం చేసి ప్రజల్లో అధికారులను చులకన చేసారని తెలిపారు. ధరణి వల్ల పట్టాలు కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో పటిష్టమైన ఉన్నప్పుడు పట్వారి వ్యవస్థ ఉండేదని రకం రశీదును ఆధారంగా తీసుకొని అమ్ముకున్న, కొనుగోలు చేసిన ఇద్దరు వ్యక్తుల వివరాలు పహణి లో పక్కాగా నమోదు చేసేవారని అన్నారు. ప్రతి సంవత్సరం జమాబంది చేసి పట్టాకాలంలో కొనుగోలు దారు పేర్లు ఎక్కించడం వల్ల భూమి హక్కులు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వాహయంలో ధరణి పేరుతో ప్రజల భూములను దగా, దోపిడీ చేశారని, అనేక అక్రమాలు చేసి, వాళ్ళ కడుపులు నింపుకున్నారు తప్ప పేదలకు న్యాయం చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేసి రైతులకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం, రైతులకు ఒక ఆదర్శవంతమైన చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. భూ మాత చట్టాన్ని 9 మంది సీనియర్ అధికారులతో కమిటీ వేసి భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో అధ్యయనం చేసి కష్టపడి ప్రజలకు అనుకూల మైనటువంటి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని, వాటిని క్రోడీకరించి ఇంకేమైనా చట్టంలో జత చేయాల్సిన విషయాలు ఉంటే జాతచేస్తామని తెలిపారు. తదుపరి మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని భూ భారతిలో చేర్చి రైతుకు వెసులుబాటు కల్పించే విధంగా పట్టాలివ్వాలి, హక్కులు కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధరణి వల్ల రైతులు కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగి వేసారి, అధికారుల మీద పెట్రోల్ పోసిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ధరణి వల్ల ప్రజలు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో సుమారు 70సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు, పాస్ బుక్ రాకపోవడం వల్ల రైతు బంధు, రైతు బీమా, బ్యాంక్ రుణాలు రాక అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ లేక పేద రైతులు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దున్నుకునే రైతులకు పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, నూతన చట్టం ప్రకారం అన్ని హక్కులు కల్పిస్తామని తెలిపారు. 30 రోజుల భూ సమస్యలు తహసీల్దార్ పరిష్కరించే విధంగా చట్టంలో పొందుపరిచినట్లు తెలిపారు. 30 రోజుల్లో తహసిల్దారు రిజిస్ట్రేషన్ చేయకపోతే ఆటోమేటిక్‌గా భూ భారతిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని ఆయన తెలిపారు. తహసిల్దారు మీద ఆర్డీవోకి ఆర్డిఓ మీద కలెక్టర్‌కి కలెక్టర్ మీద ల్యాండ్ రెవెన్యూ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసే అవకాశాన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల భూములకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని దరణి వచ్చిన తరువాత గత ప్రభుత్వం అట్టి కమిటీని రద్దు చేసి, ఇష్టానుసారంగా నమోదులు చేశారని అన్నారు. నిపుణులతో కమిటీ వేసి ఎవరికి అన్యాయం జరగకుండా నిష్పక్షపాతంగా భూమి హక్కులు కల్పనకు దేశంలోనే ఆదర్శంగా ఉండే చట్టాన్ని తెచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..భూమికి భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. దీని వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా నమోదు చేయబడతాయని తెలిపారు. 12 నుండి సాగులో ఉంటే విచారణ నిర్వహించి పట్టా ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ఒకటి ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చే విధంగా భూ భారతిలో వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం రైతులు సద్వినియోగం చేసుకొని అన్ని రకాల హక్కులు పొందాలని సూచించారు. రైతులు నూతన చట్టంపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 1989లో ఆర్ ఓ ఆర్ చట్టానికి రూల్స్ అమలు చేశారని తదుపరి 2020లో ధరణి చట్టం తీసుకువచ్చారని కానీ ధరణిలో ఎలాంటి రూల్స్ పెట్టలేదని, 2025 లో వచ్చిన భూ భారతి చట్టంలో అన్ని రూల్స్ పెట్టినట్లు తెలిపారు. అసెంబ్లీలో భూ భారతి చట్టం అమలు జరిగిందని ఏప్రిల్ 14న గౌరవ ముఖ్యమంత్రి చట్టానికి రూల్స్ ఫ్రేమ్ చేసి ప్రారంభించారని తెలిపారు. 18 సంవత్సరాల తర్వాత ఆర్ ఓ ఆర్ రూల్స్ వచ్చాయని, దరణిలో రూల్స్ లేవని భూభారతి పోర్టల్ చట్టం ద్వారా పటిష్టమైనటువంటి చట్టాన్ని అందుబాటులో తీసుకొచ్చారని తెలిపారు. దీనివల్ల ప్రజలకు అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో మంచి సెక్షన్లు కూడా పకడ్బందీగా అమలు చేశారని లబ్ధిదారులకు మేలు చేసే విధంగా రూపొందించారని తెలిపారు. తప్పుడు, మిస్సింగ్ ఎంట్రీలు నమోదైన పక్షంలో పహనీలో కరెక్షన్స్ చేయడానికి అవకాశం వచ్చిందని అప్పీలు చేసుకోవడానికి కూడా అవకాశం ఇచ్చారని ఆయన సూచించారు. దరణిలో తహసిల్దారు రిజెక్ట్ చేసిన పక్షంలో అప్పుడు సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి వచ్చేదని నేడు తహసిల్దార్ నుంచి ఆర్డీవో, ఆర్డీవో నుంచి కలెక్టర్ వరకు, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా వెళ్ళొచ్చని అన్నారు. ఉచితంగా న్యాయ సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు, సింగిల్ విండో ఛైర్మన్ మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## గుడి నిర్మాణం ఆపాలంటూ తహసీల్దార్‌కు ఫిర్యాదు



చెన్నారావుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి నిర్మాణాన్ని పలువురు రైతులు సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఊర చెరువు దగ్గర బోర్డుపైన ఇటీవలే కొంత మంది వ్యక్తులు పెద్దమ్మతల్లి గుడినిర్మాణం చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. ఇట్టి భూమిని గత కొన్ని సంవత్సరాల క్రితం బుడిగె నర్సయ్య అనే రైతు నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి ఆదారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. కావున అధికారులు స్పందించి విచారణ చేపట్టి న్యాయం చేయాలని రైతులు భూక్య మాన్‌సింగ్, భూక్య నర్సింహ, భూక్య ఈర్య, భూక్య శ్రీనివాస్, బోడ భద్రులు పేర్కొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన తెలంగాణ శ్రీనివాస్




చెన్నారావుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఉద్యమకారుడు తెలంగాణ శ్రీనివాస్ సోమవారం చెన్నారావుపేట ఎస్ఐని ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శ్రీనివాస్ పోలీస్టేషన్‌కు చేరుకొని ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో సన్మానించి పలు అంశాలను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతలను ఆదుపు చేయడంలో పోలీసులే కీలకమన్నారు. వివిధ కేసుల్లో స్టేషన్‌కు వచ్చే వారిని సైతం ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం అమలులో ఉందన్నారు. తమవంతు బాధ్యతగా శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మొగిళి ప్రతాప్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉప్పలయ్య, శ్రీనివాస్, బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల సమ్మేళనమే దేశసమైఖ్యత



చెన్నారావుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

సమాజంలో ఉన్నటువంటి అన్ని మతాలు, బాషలు, ప్రాంతాలు, సాంప్రదాయ ఆచారాలు వేరైనప్పటికి దేశ సమేఖ్యతే ప్రధానమని ఉప్పరపల్లి పాఠశాల హెచ్ఎం జయ అన్నారు. స్థానిక పాఠశాలలో ఏక్‌భారత్, శ్రేష్టభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హర్యాన సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలు, రుచికరమైన వంటకాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వివిధ రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఆచార సాంప్రదాయాలను వివరించారు. భిన్నత్వంలో ఏకత్వం ఎంతో ముఖ్యమని ఇలాంటి విధానాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. అనంతరం చేపట్టిన సాంస్కకృతి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మొగిళి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



నెక్కొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలోని చిన్న కోర్పోల్, అప్పల్‌పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిగా హాజరై రజతోత్సవ సభను విజయవంతం చేయవలసిందిగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు లాయర్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య, బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచ్ బాదవత్ స్వరూపరవి, చిన్నకోర్పోల్ మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, బక్కి కుమారస్వామి, మాతంగి రాజు, పార్టీ అధ్యక్షులు తోగరు వెంకన్న, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడా పక్షోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌జెడి



నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

పోషక పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా సోమవారం నర్సంపేట రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి ఆర్‌జెడి ఝాన్సీరాణీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిడిపిఓ మధురిమ అధ్యక్షతన గర్భిణీస్త్రీలకు సీమంతాలు, లోపపోషణ గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ సాదారణ స్థాకి తీసుకువచ్చిన తల్లిదండ్రులకు సత్కారం, ప్రీస్కూల్ కార్యక్రమాలు నేర్చుకొని ప్రాథమిక పాఠశాలలకు సిద్దమైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, లబ్ధిదారులు వైవిద్యమైన ఆహారం, చిరుధాన్యాలతో చిరుతుళ్ల వంటి వాటిపై పోషకాహార సేవ సంస్థ నుండి శివనాగజ్యోతి గర్భిణీలలో మానసిక సంతులతపై జననం కోసం సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి ఝాన్సీలక్ష్మిబాయి, ఎంపిడివో శ్రీనివాస్‌కుమార్, ఏఎన్ఎం కవిత, సునిత, సూపర్వైజర్లు రమ, రాధ, జయరాణి తదితరులు పాల్గొన్నారు.

## పూలమాల వేసి కుటుంబ సభ్యులకు పరామర్శ



చెన్నారావుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో మృతుని చిత్రపటానికి పూలమాల వేసి స్థానికులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన నాగోతు జయరాజు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన దశన దిన కర్మ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ మేరకు కొండవీటి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో జయరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను మరోసారి పరామర్శించారు. పరామర్శించి వారికి మనోదైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నరిశెట్టి సెలీనా, మల్లవరపు శౌరి రాజు, నరిశెట్టి రాజు, పుట్టి భాస్కర్, నాగోతు భాస్కర్, నరిశెట్టి రజిని, యుద్దనపల్లి తామరసమ్మ, కొండవీటి శౌరిలు, నాగోతు కిరణ్‌కుమార్, రెడ్డిమాస్ కిషోర్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ నగరం గరీబ్ బస్తీ మౌలిక వసతులు కల్పించాలి



నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అంబేద్కర్ నగరం గరీబ్ బస్తీ మౌలిక వసతులు కల్పించాలని రిలే నిరాహార దీక్షలు నేటికీ 28వ రోజు రిలే నిరాహార దీక్షుగా సభాధ్యక్షులుగా దళిత రత్న ఎమ్మార్పిఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ ప్రతినిధి కళ్లేపల్లి ప్రణయ్ దీప్ నిర్వహించగా ముఖ్య అతిథిగా దళిత రత్న అందె రవి, డిబిడిపిఎస్ ప్రజా దండోరా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ నర్సంపేటలో సోమవారం స్థానిక పాత ఎంఆర్ఓ ఆఫీస్ గ్రౌండ్ ఎంఎస్‌పిడిబిడిపిఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నేటికీ 28వ రోజుకు చేరుకోవడం జరిగిందన్నారు. డిబిడిపిఎస్ గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తీ ఎస్సీఎస్టీబీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదల గుడిసెలు వేసుకోవడం జరిగిందన్నారు. నిల్వ నీడలేని పేద ప్రజలకు గరీబ్ బస్తీలో నీళ్లు, ఇంటి నెంబర్లు, రోడ్ల సౌకర్యం, కరెంటు తక్షణమే ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ జలగం రమేష్, ఉప్పన్న, రామ్ జిసాచారి రవి, వేణు, విజయ, ప్రమీల, నిర్మల, స్వప్న, విమల, కవిత, స్వప్న, భూమమ్మ, నవ్య, వేణు, సుధాకర్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ని కలిసిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కేంద్రమంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్‌ని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికై మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చూపాలని మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పలు సూచనలు చేశారు. బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



నెక్కొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నెక్కొండ మండలం తొపనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగారపు వెంకన్న-యాదమ్మ చిన్న కుమారుడు రంజిత్-పూజ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య, బొల్లెబోయిన వీరస్వామి, బక్కి కుమారస్వామి, మాతంగి రాజు, మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన వెంకన్న, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ వేడుకలకు 10 లక్షల మంది హాజరవుతారు... .

### జిల్లా.అధ్యక్షులు వినయ్ భాస్కర్..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రానికి ఈ నెల 27న జరిగే సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేసిఆర్ హాజరవుతున్న క్రమంలో సభా వేదికను చూడడానికి వచ్చిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరైనారు వారిలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్..... రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు నాగుర్ల వెంకన్న వాసుదేవ రెడ్డి శోభన్ బాబు వై సతీష్ రెడ్డిరాకేష్ రెడ్డి రాష్ట్రనాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం కిషన్ రావు పరిశీలించారుఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను తిలకించి మీడియా సమావేశంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నరు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 15 నెలలు గడిచిన నెరవేర్చకపోవడంతో ప్రజలు అభివృద్ధి పై నిరాశ నిస్పృహతో ఉన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదని పూర్తిగా నమ్ముతూన్నారు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఎవరికి వీలైనంత గా వారు ట్రాక్టర్లలో వ్యాన్లలో బస్సులలో వారికి వారు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ గా హాజరై సక్సెస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు యావత్ ప్రజానీకం కేసిఆర్ గారు మా భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు ఏం సందేశం ఇవ్వబోతున్నారు అని ఎదురుచూస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచిన ఎటువంటి అభివృద్ధి జరుగుతలేదు అని అన్నారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు రైతు బీమా రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు వృద్ధులకు పించిన్లు పెంచుతామని చెప్పి మరిచిపోయారని ఎద్దేవా చేశారు హామీలు ఇప్పుడు వరకే కానీ నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు సభా పనులు వేగంగా చేయాలని సూచించారు వాటర్ మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ తంగేడ మహేందర్ యేల్పూరి స్వామి తంగేడ నగేష్ పోరెడ్డి రవీందర్ రెడ్డి కడారి రాజు గుండేటి సతీష్ వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ అంబాల రాజ్ కుమార్ చిట్టి గౌడ్ డెంగు రమేష్ బొంకురి కార్తీక్ నవీన్ అనిల్ మురళి పాల్గొన్నారు



మాట్లాడారు సిల్వర్ జూబ్లీ పేరిట వ్యవసాయదారులకు అన్యాయం జరిగిందనీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేవాదుల ఆయకట్టు ప్రాంతాలను సుధును చేసి రైతులను అన్యాయం చేస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా అన్నారు...

## ఎల్కతుర్తిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రానికి సోమవారం రోజున వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.కు మండల పార్టీ అధ్యక్షులు ఇంద్ర సేన రెడ్డి తో పాటు గోలి రాజేశ్వర్ రావు శనిగరపు. వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు విలేఖర్లతో మాట్లాడుతూ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల సిల్వర్ జూబ్లీ సభ ను జరుపుకుంటున్న సందర్భంగా చెట్లు కాలువలను పాడు చేస్తూ వ్యవసాయదారులకు జరుగుతున్న నష్టాలపై పరిశీలించేందుకు ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేసి



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త)

ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దామెర మొగిలి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సోమవారం బహిరంగ సభ సందర్భంగా నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బీఆర్ఎస్‌కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.27న బహిరంగ సభకు వెళ్లే ముందు పార్టీ జెండాలను ఆవిష్కరించి బయలు దేరాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను, హామీలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించమంటూ మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని, తులం బంగారం హామీని తప్పుగా మలిచారని మండిపడ్డారు. రుణమాఫీ రైతు భరోసా పథకాలు ఇంక నెరవేరే లేదని తెలిపారు. గులాబీ సైనికులారా లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రజతోత్సవ మహాసభల్లో పార్టీ పటిష్టత ప్రజా ఉద్యమ నిర్మాణం కొరకు అధినేత కేసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ క్యాడర్ ఎలాంటి అందోళన చెందకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ వారికి అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణాసౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. బయటికి వెళ్లే ముందు కాటన్ దుస్తూలు ధరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. గర్భిణీస్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, స్టాఫ్ నర్సు విజయలక్ష్మి, ఎల్టి స్వప్న, జ్యోతి, ఏఎన్ఎం సరిత పాల్గొన్నారు.



## చలివేంద్రాలు నిర్వహణ కరువు

నడికూడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నడికూడ మండలంలోని గ్రామాలలో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలు నిర్వహణ కరువయ్యాయి. ప్రజల దహర్తిని తీర్చేందుకు మండల కేంద్రంతో పాటు మండలం లోని కొన్ని మేజర్ గ్రామపంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీలకు ఆదేశాలు రావడం జరిగింది. చలివేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ రంజన్ లలో రోజు నీరు నింపకపోవడంతో రంజన్ లు కాళీగానే కనపడుతున్నాయి.ప్రతీ రోజు శుభ్రం చేసి అందులో త్రాగునీరు అందుబాటులో ఉంచాల్సి ఉండగా ఈ నిర్వహణ లేకపోవడం, నడికుడ మండలంలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన కొన్ని చలివేంద్రాలు నీరు లేక ఖాళీగానే ఉండడంతో పేరుకే చలివేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ అందులో నీరు ఉండడం లేదంటూ ప్రజల నుండి విమర్శలు ఎదురవుతున్నాయి.




## పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం..

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం ఏప్రిల్ 21 ప్రభాతవా

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. గత నెల మార్చిలో మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగిన 18వ జాతీయ పోలీస్ షూటింగ్ (స్పోర్ట్స్) ఛాంపియన్ షిప్ లో తెలంగాణ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించి మూడు వందల మీటర్ల మహిళా జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సుబేదారి ఏఎస్ఐ సువర్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు కాలంలో ఈ క్రీడలో రాణించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని పోలీస్ కమిషనర్ సువర్ణకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదరపు డిసిపి రవి పాల్గొన్నారు



## రెవెన్యూ సదస్సుపై అవగాహన కలిగి ఉండాలి

### తహసీల్దార్ గిరిబాబు

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):

గ్రామ రెవెన్యూ సదస్సుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. మండలంలోని లక్ష్మీ దేవిపేట, నల్లగుంట గ్రామాల్లో సోమవారం గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి రైతు రెవెన్యూ సదస్సు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ఈ సదస్సులో రైతులు తమ పలు భూ సమస్యలపై అర్జీల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. నల్లగుంట గ్రామంలో మొత్తం 345 దరఖాస్తులు రాగా.. లక్ష్మీ దేవిపేట గ్రామంలో మొత్తం 977 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ గిరిబాబు పేర్కొన్నారు.



## అందరి భాగస్వామ్యంతోనే గోవులను కాపాడవచ్చు.

**అఖిలభారత గోరక్ష సహ ప్రముఖు ఆకారపు కేశవ్ జి**

*వరంగల్ కలెక్టరే ట్ ఏప్రిల్ 21 ప్రభాత వార్త:*

అందరి భాగస్వామ్యంతోనే గోవులను సంరక్షి ంచడం సాధ్యమవుతుందని అఖిలభారత గోరక్ష సహ ప్రముఖు ఆకారపు కేశవ్ జి అన్నారు సోమవారం దేశి గోరక్ష సంవర్ధన సమితి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ విభాగ్ సమావేశము వరంగల్



మహానగరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత గోరక్ష సహ ప్రముఖు ఆకారపు కేశవ్ జి ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశంలో మాట్లాడుతూ గోవుల యొక్క ప్రాముఖ్యత గోవులను మనం ఏ విధంగా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరము గోవులను కాపాడుకునే క్రియలో అందరము పాలుపంచుకోవాలి అని వారు తెలియజేచేశారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు కార్యకర్తలు గోశాల నిర్వాహకులు విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర అన్ని ప్రకండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు. గోరక్ష ప్రాంత అధ్యక్షులు ఇసంపెల్లి వెంకన్న ప్రాంత కార్యవర్గ సభ్యులు తాడిశెట్టి శ్రీధర్ రాధాకృష్ణ వరంగల్ అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి వరంగల్ జిల్లా వివా కార్యదర్శి నంద్యాల చంద్రబాబు జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు జిల్లా గోరక్ష ప్రముఖ నంగునూరి నాగరాజు హనుమకొండ ప్రకాండ అధ్యక్షుడు పెల్లి సునందు విశ్వవిద్యాలయ ప్రఖండ అధ్యక్షులు ఓం కుమార్ కాజీపేట అధ్యక్షుడు రామానుజం రామకృష్ణ వెంకన్న రవీందర్ నర్సంపేట ప్రకండ రవీందర్ మొదలైన కార్యకర్త సోదరులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడమే మా లక్ష్యం !!

**కార్మిక అధికారి వినోద్ కుమార్**

*పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త)*

బాటసారుల దాహార్తిని తీర్చడమే తమ లక్ష ్యమని పరకాల కార్మిక



శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని జయ థియేటర్ రోడ్డులో కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కార్మిక శాఖ అధికారి వినోద్ కుమార్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వేసవి కాలంలో దారిన వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాటసారులకు ఎండాకాలంలో చల్లని మంచినీటిని అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీ ్మపతి, బి ఎం ఎస్ సీనియర్ నాయకుడు అడగాని జనార్దన్ రావు, మందార రాజు దుంపేటి రమేష్ కుమార్ బొచ్చు కుమార్ మారపల్లి

## కమర్షియల్ చెత్త సేకరణ పై దృష్టి సారించండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ బీట్ బజార్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మేయర్**

**కమర్షియల్ చెత్త సేకరణ పై దుకాణ దారులకు అవగాహన కల్పించాలన్న మేయర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

కమర్షియల్ చెత్త సేకరణ పై శానిటేషన్ అధికారులు దృష్టి సారించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.వరంగల్ పట్టణంలోని బీట్ బజార్ లో సోమవారం మేయర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి శానిటేషన్ తీరు ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం ను దృష్టి లో ఉంచుకొని బీట్ బజార్



ప్రాంతంలో వర్షం నీరు నిలవకుండా ప్రణాళిక బద్ధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేసవి కాలంలో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించడం కోసం ప్రణాళికలు తయారు చేసుకొవాలన్నారు. కమర్షియల్ కలెక్షన్ ను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ ప్రాంతం లోని దుకాణ దారులు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకునేలా చూడడం తోపాటు ఏ సమయానికి చెత్త సేకరణ వాహనం వస్తుందో వారికి తెలియజేయాలని అన్నారు. ఈ ప్రాంతం లో దుకాణ దారులు ఇష్టారీతిన చెత్త తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను బయట పడవేయడం ద్వారా అవి డ్రైన్ లలోకి చేరుతున్నాయని, వాటి ద్వారా కలిగే అనర్థాలు, నష్టాల పట్ల వారికి అవగాహన కలిగించి చెత్తను మున్సిపాలిటీ సిబ్బందికి అందించేలా చూడాలని అన్నారు. నాలా లు ఎక్కడైతే అవసరమో అట్టి ప్రాంతాలను గుర్తించి నిర్మించడానికి అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైన్ ల మీద అక్కడక్కడ ఏర్పాటు చేసిన జాలీ లను తరచుగా ఓపెన్ చేసి చెత్తను తొలగించేలా చూడడం తో పాటు వాటిని తెరిచి ఉంచాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ టి పి ఎస్ అనిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణకు సహకరించం

**డిగ్రీ కళాశాల యాజమాన్యాల సంఘం అల్టిమేటం**

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో త్వరలో జరగనున్న సెమిస్టర్ పరీక్షలకు సహకరించేది లేదని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘం తేల్చి చెప్పింది. ఈ మేరకు సోమవారం యూనివర్సిటీ ఉన్నతాధికారులుతో పాటు పరీక్షల నియంత్రణ అధికారికి లేఖను సమర్పించింది. మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదలపై స్పష్టత ఇస్తే తప్ప పరీక్షలు నిర్వహించబోమని తేల్చి చెప్పారు. బకాయిలు విడుదల కాక కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. అధ్యాపకుల వేతనాలు చెల్లించలేక పోతున్నామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయించే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దిశగా తప్పనిసరి పరిస్థితుల్లో పరీక్షల బహిష్కరణ నిర్ణయాన్ని రాష్ట్ర శాఖ తీసుకుందన్నారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సుప్మా పరిధిలోని కళాశాలలు పరీక్ష ఫీజులు చెల్లించవని నిర్వహణకు సహకరించమని సుప్మ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శ్రీపాద నరేష్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి,వేణు,ఇంద్రసేనారెడ్డి, రవీందర్, శశాంక్, శ్రీనివాస్, రాజేందర్, కొలనూరు శేఖర్ రెడ్డి, గూగ్గిల జగన్ గౌడ్, భూమేష్ ,వేణు కుమార్,తదితరులు పాల్గొన్నారు....

## నిరంతర కృషి పట్టుదలే విజయానికి మార్గం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

నిరంతర కృషి, పట్టుదలే విజయానికి మార్గం అని కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య కట్ల రాజేందర్ అన్నారు. శనివారం యూనివర్సిటీ పిజి కళాశాల సుబేదారిలో వైబ్రేన్స్-2కె25 - అన్యువల్ స్పోర్స్ అండ్ కల్చరల్ డే సెలబ్రేషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పిన్సిపాల్



ఆచార్య పి.వరలక్ష్మీ అద్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆచార్య కట్ల రాజేందర్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కష్టించే తత్వం, పట్టుదల, అకాడమిక్స్ పై పట్టు, లక్ష్యం, జీవన నైపుణ్యాలు విజయమార్గాన్ని సుగమం చేస్తాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య మాట్లాడుతూ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కుడా విద్యార్థి దశలో చాలాఅవసరం అన్నారు. సమాజమార్పు విద్యార్థుల తోనే సాధ్యం అన్నారు. కళాశాల పిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ మాట్లాడుతూ యూనివర్సిటీ విద్య టర్నింగ్ పాయింట్ అని మరువవద్దు అన్నారు. అందుకు ఆటలు ఎంతోదోహదం చేస్తాయన్నారు. కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ పిన్సిపాల్ ఆచార్య అమరవేణి మాట్లాడుతూ విద్యనేర్పిన గురువులపట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలన్నారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ బి.రమ మాట్లాడుతూ సమాజంపట్ల బాధ్యతతో ఆలోచించాలి, మీ శక్తిని మీరు నమ్మాలి, మీ ప్రస్థానం మీరే మొదలు పెట్టాలి, ఉన్నతంగా ఉండాలి, ఉన్నతంగా ఆలోచించాలని, అందుకుమనలో ఉన్న ప్రత్యేకత ను నిరూపించుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటిల, సాంస్క ృతిక పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రమబద్ధీకరణ న్యాయమైనది

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని వివిధ ప్రభుత్వాలను అనేక సందర్భాల్లో కోరడం జరిగింది. కానీ ఏ ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోక పోవడం శోచనీయమైనదని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల క్రమబద్ధీకరణ న్యాయమైన డిమాండ్ అని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆల్ ఇండియా నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా. పుల్ల శ్రీనివాస్ గారు అన్నారు. నేడు కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నిర్వహిస్తున్న మూడవరోజు సమ్మెకు విచ్చేసి తమ అసోసియేషన్ మద్దతును తెలియజేస్తూ ఆయన మాట్లాడినారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సామాజిక సమస్యగా భావించి మానవతా దృక్పథంతో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బాలరాజు పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిశోధక విద్యార్థి బి నర్సింహరావు లు విచ్చేసి తమ మద్దతును తెలియజేస్తూ ఉన్నత విద్యారంగం సంక్షోభంలో నుండి కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని భావించిన యూనివర్సిటీ మేధావులు ఈ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే కాంట్రాక్టు అధ్యాపకులసమస్యను ఇంతవరకు పరిష్కరించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కాంట్రాక్టు అధ్యాపకులు కోరడం సహజమైనదేనని వారి సమస్య పరిష్కరించకుంటే తెలంగాణ లో సామాజిక సంక్షోభం నెలకొంటుందని మాట్లాడినారు. ఈ సమ్మె కు వివిధ డిపార్ట్మెంట్లో విద్యార్థిని విద్యార్థులు టెంట్ కు విచ్చేసి తమ మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పీ.కరుణాకర్‌రావు, సంకినేని వెంకన్న, బిక్షపతి, శ్రీధర్‌కుమార్ లొద్,సాదు రాజేష్, సతీష్, ఫిరోజ్,జూల సత్య,చంద్రశేఖర్, రఘువర్ధన్‌రెడ్డి, ఆరూరి సూర్యం, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, సిద్ధార్థ, శ్రీదేవి, శ్రీలత, కవిత, స్వప్న,వందన, వీణ, వాణిశ్రీ, పరినఫాతిమా, బ్లేస్సి ప్రియాంక, సుజాత, సునీత, గడ్డంకృష్ణ, బ్రహ్మం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.